# నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | బుధవారం | 22-04-2026 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 5 | సంచిక:174 | పేజీలు: 4 | వెల: రూ.1/-





## అంబటి రాంబాబుపై మరో కేసు నమోదు

వైఎసీపీ సీనియర్ నేత అంబటి రాంబాబుకు కష్టాలు ఇప్పట్లో తీరేలా లేవు. సత్తెనపల్లి లక్కీడ్రా, ముఖ్యమంత్రి చంద్రబాబుపై వ్యాఖ్యల కేసుల నుంచి ఇప్పుడిప్పుడే కొంత రిలాక్స్ అవుతున్న ఆయనపై మరో కొత్త కేసు నమోదైంది. కేసు వివరాల్లోకి వెళితే... తన ఇంటిపై జరిగిన దాడికి నిరసనగా, దోషులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆయన గుంటూరు కలెక్టరేట్ వద్ద చేపట్టిన నిరాహార దీక్షే ఇప్పుడు ఆయనపై మరో కేసు నమోదుకు దారితీసింది.



అమెరికా-ఇరాన్ చర్చలపై
## ఆశలు

- అమెరికా, ఇరాన్ మధ్య కాల్పుల విరమణ పొడిగింపు అవకాశాలు
- 753 పాయింట్ల లాభంతో 79,273 వద్ద ముగిసిన సెన్సెక్స్

ఇంటర్నెట్ డెస్క్,ఏప్రిల్21

అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు అందడంతో భారత స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో రోజూ లాభాల్లో ముగిశాయి. అమెరికా, ఇరాన్ మధ్య జరగనున్న చర్చల్లో కాల్పుల విరమణ ఒప్పందాన్ని పొడిగించవచ్చనే ఆశలతో ఇన్వెస్టర్ల సెంటిమెంట్ బలపడింది.

టీజీఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై
# ప్రభుత్వం దృష్టి

- సర్వీస్ రూల్స్, ఇతర అంశాల అధ్యయనానికి ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు
- కమిటీ చైర్మన్‌గా రవాణా, ఆర్ అండ్ బీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి
- సభ్యులుగా ఆర్థిక, కార్మిక శాఖల కార్యదర్శులు, ఆర్టీసీ ఎండీ
- 4 వారాల్లోగా ప్రభుత్వానికి తుది నివేదిక ఇవ్వాలని ఆదేశం




హైదరాబాద్,ఏప్రిల్21,(నిజం చెపుతాం)

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఆర్టీసీ) ఉద్యోగుల సమస్యల పరిష్కారం దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఆర్టీసీ కార్మికుల సర్వీస్ రూల్స్, ఇతర పెండింగ్ సమస్యలపై అధ్యయనం చేసేందుకు ఉన్నత స్థాయి అధికారులతో కూడిన ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. గత కొంతకాలంగా తమ సేవా నిబంధనలతో పాటు పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీజీఆర్టీసీ ఉద్యోగుల నుంచి ప్రభుత్వానికి భారీగా వినతులు వస్తున్నాయి. ఈ విజ్ఞప్తులను లోతుగా పరిశీలించిన ప్రభుత్వం.. ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధ్యయనం చేసి, తగిన సిఫార్సులు చేసేందుకు ఈ కమిటీకి బాధ్యతలు అప్పగించింది. ఈ ఉన్నత స్థాయి కమిటీకి ఛైర్మన్‌గా రవాణా, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వ్యవహరించనున్నారు. కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, అలాగే ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి ఇందులో సభ్యులుగా ఉంటారు. టీజీఆర్టీసీ వైస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఈ కమిటీలో సభ్యుడిగా, కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తారు.

నేటి అర్థరాత్రి నుంచి నిలిచిపోనున్న
## ఆర్టీసీ బస్సులు

- సమ్మె నోటీసు ఇచ్చి 41 రోజులవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్న జేఏసీ
- సమ్మెకు మద్దతు ప్రకటించిన కవిత






గోర్ఖా సమస్యకు
## 6 నెలల్లో పరిష్కారం

- దశాబ్దాల నాటి గోర్ఖా సమస్యకు పరిష్కారం చూపుతామన్న అమిత్ షా
- గోర్ఖా ప్రజల మనోభావాలను అర్థం చేసుకునే పార్టీ బీజేపీయేనని వ్యాఖ్య
- ఆరు నెలల్లోనే గోర్ఖాల ముఖంలో ఆనందాన్ని చూస్తారన్న అమిషా

న్యూఢిల్లీ,ఏప్రిల్21,(నిజం చెపుతాం)

పశ్చిమ బెంగాల్‌లోని కుర్సియాంగ్‌లో జరిగిన ఎన్నికల సభలో కేంద్ర మంత్రి అమిత్ షా ప్రసంగిస్తూ... గోర్ఖా వర్గ ప్రజలకు భారీ భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే దశాబ్దాల కాలం నాటి గోర్ఖా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని ఆయన స్పష్టం చేశారు. గోర్ఖా ప్రజల మనోభావాలను, వారి ఆందోళనలను అర్థం చేసుకోగల ఏకైక పార్టీ బీజేపీయేనని, మరే ఇతర పార్టీ కూడా ఈ సమస్యను పరిష్కరించలేదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లోనే గోర్ఖాల ముఖంలో ఆనందాన్ని చూస్తారని... వారు శాంతియుతంగా జీవించేలా పరిష్కారాన్ని గుర్తిస్తామని హామీ ఇచ్చారు. అయితే, తన ప్రసంగంలో అమిత్ షా ఎక్కడా నేరుగా 'గోర్ఖాల్యాండ్' లేదా 'ప్రత్యేక రాష్ట్రం' అనే పదాలను వాడకపోవడం గమనార్హం. కేవలం 'సమస్య పరిష్కారం' అనే అంశంపైనే ఆయన దృష్టి సారించారు.




భానుడి
## భగభగ

- ప్రపంచంలోనే అత్యంత వేడి నగరాల జాబితాలో 14వ స్థానంలో మంచిర్యాల
- మంచిర్యాలలో అత్యధికంగా 43.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు

హైదరాబాద్,ఏప్రిల్21,(నిజం చెపుతాం)

తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. భానుడి భగభగలకు రాష్ట్ర ప్రజలు అల్లాడిపోతున్నారు. ఎండల తీవ్రత ఏ స్థాయిలో ఉందంటే, మంచిర్యాల ప్రపంచంలోనే అత్యంత వేడి నగరాల్లో ఒకటిగా నిలిచింది.




కేసీఆర్ ఆదేశాల మేరకే
# ఢిల్లీకి వెళ్లాను

- తన ఢిల్లీ పర్యటనపై రేవంత్ రెడ్డి సీఎంవో నుంచి లీకులు ఇచ్చారని విమర్శ
- విషయం ఉన్నవారు ఎవరూ ఇలాంటి పనులు చేయరన్న హరీశ్ రావు

హైదరాబాద్,ఏప్రిల్21,(నిజం చెపుతాం)

తమ పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు తాను ఢిల్లీకి వెళ్లానని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఆయన చెప్పిన పని కోసమే తాను, వినోద్ కుమార్ తదితరులం వెళ్లామని చెప్పారు. ముఖ్యమంత్రి పెట్టే అక్రమ కేసులను ఎదుర్కోవడానికి, కాళేశ్వరం కేసులపై ఢిల్లీకి వెళ్లి లాయర్లతో చర్చించినట్లు చెప్పారు. కానీ తన ఢిల్లీ పర్యటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎంవో నుంచి లీకులు ఇచ్చారని, మీడియా వాళ్లతో అర్థం లేని బ్రేకింగ్‌లు పెట్టించారని ఆరోపించారు.

ఎన్డీయేతోనే తమిళనాడుకు
## పూర్వ వైభవం

- తమిళనాడులో చంద్రబాబు ఎన్నికల ప్రచారం
- చెన్నైలో కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి మీడియా సమావేశం



ఇంటర్నెట్ డెస్క్,ఏప్రిల్21

అభివృద్ధి, సంక్షేమం, ఉద్యోగాల కల్పన జరగాలంటే అది ఒక్క ఎన్డీఏతోనే సాధ్యమని, తమిళనాడు రాష్ట్రానికి పూర్వవైభవం తీసుకురాగల శక్తి ఎన్డీఏ కూటమికి ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. తమిళనాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం నాడు చెన్నైలో కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.


యువతకు, ఉద్యమకారులకు
# పెద్దపీట వేస్తాం

ఈ నెల 25న కొత్త రాజకీయ పార్టీని ప్రకటించనున్న కల్వకుంట్ల కవిత

హైదరాబాద్,ఏప్రిల్21,(నిజం చెపుతాం)

తెలంగాణ రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పార్టీలకు ప్రత్యామ్నాయంగా నిలిచేందుకు జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన కొత్త రాజకీయ ప్రస్థానానికి ముహూర్తం ఖరారు చేశారు.





ఈశాన్యంలో
## భూకంపం

- మణిపూర్‌లోని కామ్‌జాంగ్ కేంద్రంగా 5.2 తీవ్రతతో ప్రకంపనలు
- అస్సాం, నాగాలాండ్, మేఘాలయలోనూ కంపించిన భూమి

ఇంటర్నెట్ డెస్క్,ఏప్రిల్21

ఈశాన్య రాష్ట్రాలను మరోసారి భూప్రకంపనలు వణికించాయి. ఈరోజు ఉదయం మణిపూర్ కేంద్రంగా భూకంపం సంభవించింది. దీని ప్రభావంతో మణిపూర్‌తో పాటు నాగాలాండ్, అస్సాం, మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లోనూ భూమి కంపించింది.

ఉపాధి హామీ పథకాన్ని కూటమి సర్కార్
# నిర్వీర్యం చేస్తోంది

గ్రామీణ ఆర్థిక వ్యవస్థను టీడీపీ ప్రభుత్వం దెబ్బతీస్తోందన్న జగన్

అమరావతి,ఏప్రిల్21,(నిజం చెపుతాం)

టీడీపీ కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు జీవనాధారమైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని (ఎంజీఎన్ఆర్ఈజీఏ) ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఆయన ఆరోపించారు.

# నన్ను ఎవరూ లొంగదీసుకోలేరు

తనను అడ్డుకోవాలని ఎన్నో శక్తులు చూశాయన్న విజయ్

ఇంటర్నెట్ డెస్క్,ఏప్రిల్21

తమిళనాడు రాజకీయ రణరంగంలో ఇప్పుడు అసలైన వేడి మొదలైంది. ఏప్రిల్ 23న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం నేడు సాయంత్రంతో ప్రచారం ముగుస్తోంది. ఈ తరుణంలో, టీవీకే అధినేత విజయ్ తమిళ ప్రజలకు ఒక బహిరంగ లేఖ రాశారు. రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి తనను ఎన్నో శక్తులు అడ్డుకోవాలని చూశాయని, కానీ తాను ఎవరికీ తలవంచే ప్రసక్తే లేదని లేఖలో ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన తమిళ ప్రజలకు ఒక బహిరంగ లేఖ రాశారు.



# తమిళనాడు ఎన్నికల వేళ ధన ప్రవాహం

- రూ.1200 కోట్లకు పైగా సొమ్ము సీజ్ -తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల వేళ భారీగా నగదు, బంగారం సీజ్

ఇంటర్నెట్ డెస్క్,ఏప్రిల్21

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు ఇంకా కొన్ని రోజులే సమయం ఉండటంతో ఎన్నికల అధికారులు తనిఖీలను తీవ్రతరం చేశారు. ఏప్రిల్ 23న జరగనున్న పోలింగ్‌కు ముందు రాష్ట్రవ్యాప్తంగా భారీగా నగదు, బంగారం, మద్యం, మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటివరకు పట్టుబడిన సొమ్ము, వస్తువుల మొత్తం విలువ రూ.1200 కోట్లు దాటిందని అధికారులు తెలిపారు. ఎన్నికల పర్యవేక్షణ బృందాలు నేరుగా రూ.500 కోట్లకు పైగా విలువైన నగదు, వస్తువులను సీజ్ చేయగా, ఆదాయపు పన్ను శాఖ వంటి ఇతర ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు జరిపిన సోదాల్లో మిగతా మొత్తం పట్టుబడింది.



# నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ కౌన్సిల్ వనపర్తి జిల్లా అధ్యక్షులుగా డి.రవి ప్రసాద్ నియామకం

**సమాజ నిర్మాణంలో భాగస్వాములమవుదాం**

**డి.రవిప్రసాద్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ కౌన్సిల్ వనపర్తి జిల్లా అధ్యక్షులు**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 21 (నిజం చెపుతాం)సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఇది ఒక్కరో ఇద్దరో వళ్ళ అయ్యేది కాదని ఏదైనా ప్రశ్నించే తత్వం ప్రతి ఒక్కరూ అవలంబించుకోవాలని, అడగనిదే అమ్మైనా అన్నం పెట్టదనే చందంగా ఉంది ప్రస్తుత సమాజం. ఇందుకు స్వచ్ఛంద సంస్థలు పుట్టుకు రావాలని అప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని ఎక్కడ చూసినా అవినీతి, ఎటుచూసిన స్వార్ధ రాజకీయాలు కాబట్టి ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలను చైతన్యం చేయడమే లక్ష్యంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ రెహమాన్ వనపర్తి జిల్లా అధ్యక్షులుగా డి. రవిప్రసాద్ పై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పజెప్పిన మహమ్మద్ అబ్దుల్ రెహమాన్ సార్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ బాధ్యతతో సమాజ శ్రేయస్సు కోసం ముందుకు సాగుతామని చట్టాలపై అవగాహన కల్పించే క్రమంలో అడుగులు ముందుకు వేస్తామని త్వరలోనే మండల, జిల్లా కమిటీలను ఏర్పాటు చేసి సంస్థ బలోపేతానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా మీడియాతో ఒక ప్రకటనలో అధ్యక్షులు డి.రవి ప్రసాద్ అన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు



**పెద్దమందడి ఎస్సై జలందర్ రెడ్డి**

**మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే మీ కుటుంబం కష్టాల్లో పడుతుంది**

**రోడ్డు భద్రతపై ప్రజలకు కఠిన హెచ్చరిక**

**ప్రమాదాలను నివారించడమే ప్రధాన లక్ష్యం**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 21 (నిజం చెపుతాం)పెద్దమందడి పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం రోజు మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు ఎస్సై జలందర్ రెడ్డి, తెలిపారుమంగళవారం రోజు పెద్దమందడి పోలీస్టేషన్ పరిధిలో ఎస్సై జలేందర్ రెడ్డి ఆధ్వర్యంలో విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా రహదారులపై ప్రయాణించే వాహనదారులను ఆపి, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... మద్యం సేవించి వాహనాలు నడిపే వ్యక్తులు తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెడుతున్నారని ఎస్సై గారు తీవ్రంగా హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఇటీవల రోడ్డు ప్రమాదాలు అధికమవుతున్న నేపథ్యంలో, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని సూచించారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని గుర్తు చేశారు. ప్రజలు పోలీసులకు సహకరించి, సురక్షిత రవాణా వ్యవస్థకు తోడ్పడాలని కోరారు.

# ఆపన్న హస్తం కోసం చిన్నారుల ఎదురుచూపు

సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్ 21,(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని కడప గండి తండాకు చెందిన మూడవత్ సక్రు,ఆయన భార్య పద్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.వీరికి ముగ్గురు చిన్న పిల్లలు ఉండగా తల్లిదండ్రులను కోల్పోయిన వారు అనాధలుగా మిగిలిపోయారు.వారి భవిష్యత్తు ఇప్పుడు ప్రశ్నార్ధకంగా ఉంది.ప్రస్తుతం గ్రామస్తులు పిల్లల ఆలనా పాలన బాధ్యత తీసుకుని సహాయం చేస్తున్నారు.పల్లగట్టు తండా వాసులు కూడా ముందుకు వచ్చి రూ. 50,000 ఆర్థిక సహాయం అందించారు.అయితే ఈ చిన్నారుల విద్య,పోషణ,భవిష్యత్తు అవసరాలకు ఇంకా స్థిరమైన సహాయం అత్యవసరం.ఇంకా దాతలు కలిసి వీరి జీవితాల్లో వెలుగు



నింపాలని కోరుతున్నారు కడప గండి తండా సర్పంచ్,ప్రజలు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,తదితరులు, పాల్గొన్నారు.

# జనాభా లెక్కల సేకరణలో ఎన్యుమరేటర్ల పాత్ర కీలకం: తాహసిల్దార్ ఆంజనేయులు





ఆలేరు ఏప్రిల్ 21 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్తానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన ఎన్యుమరేటర్లు,సూపర్వైజర్ల శిక్షణ కార్యక్రమం ముగింపులో తాహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజుల శిక్షణలో నేర్చుకున్న అంశాలు ఎన్యుమరేటర్లు,సూపర్వైజర్లకు పాత్ర అత్యంత కీలకమని తెలిపారు.సర్వేను జాగ్రత్తగా నిర్వహిస్తే రాబోయే తరాలకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు.జనాభా లెక్కల సేకరణ ద్వారా భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలకు అవసరమైన ముఖ్య సమాచారం లభిస్తుందని,అందువల్ల ప్రతి వివరాన్ని ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు.ప్రజలకు కూడా విజ్ఞప్తి చేస్తూ,తమ ఇళ్లకు వచ్చిన సర్వే సిబ్బందికి సరైన సమాచారం ఇవ్వాలని,అలా చేసినప్పుడే అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా అమలవుతాయని అన్నారు.ప్రతి ఎన్యుమరేటర్ తనకు కేటాయించిన బ్లాకులు,మ్యాపులను ముందుగానే పరిశీలించి ఫీల్డ్‌లోకి వెళ్లాలని,గ్రామ స్థాయిలో అవసరమైన ఏర్పాట్లు చేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సర్వే నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు దూడల వెంకటేష్,తిరుపతి రెడ్డి,ఉపాధ్యాయులు దశమంత రెడ్డి,నాగేశ్వర్ రావు,లచ్చునాయక్,నరేష్,జ్యోతిర్మయి,జ్యోతి,నాగలక్ష్మి,ఏఎస్ఓ మహేష్,భవాని,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# నటుడు ప్రకాష్ రాజ్ పై పోలీసులకు ఫిర్యాదు చేసిన.. విహెచ్‌పీ

యాదగిరిగుట్ట,ఏప్రిల్ 21(నిజంచెపుతాం)సినీ నటుడు ప్రకాష్ రాజ్ శ్రీ సీతారాముల వారిపై చేసిన వ్యాఖ్యలు భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని ఆరోపిస్తూ విశ్వ హిందూ పరిషత్ (విహెచ్‌పీ) నేతలు యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.విహెచ్‌పీ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రచార ప్రముఖ్ దూశెట్టి పవన్ కుమార్ మాట్లాడుతూ. హిందూ ధర్మాన్ని అనుసరిస్తూ శ్రీ సీతారాముల వారిని ఆరాధ్య దైవంగా భావిస్తున్నామని తెలిపారు. ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలో ప్రకాష్ రాజ్ ఒక సభలో మాట్లాడిన సమయంలో శ్రీ సీతారాముల వనవాసాన్ని వలస కూలీలతో పోలుస్తూ అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు.ఈ వ్యాఖ్యలు కోట్లాది మంది హిందువుల భావోద్వేగాలను దెబ్బతీసేలా ఉన్నాయని, సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉందని అన్నారు. మతపరమైన నమ్మకాలను అవమానించేలా ఉన్న ఇటువంటి వ్యాఖ్యలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,పోలీసులను కోరారు.సంబంధిత వీడియో వివరాలను ఫిర్యాదుతో జత చేసి విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ జిల్లా కో-కన్వీనర్ మార్క శ్రవణ్ కుమార్, విహెచ్‌పీ గౌరాయిపల్లి గ్రామ కార్యదర్శి దూశెట్టి బాలకిషన్, రంజిత్, సాయికుమార్, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పెళ్లి రోజు వేడుకలు

సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్ 21,( నిజం చెపుతాం)సంస్థాన్ నారాయణపురం బిజెపి మండల కార్యవర్గ సభ్యుడు కరంటోతు రమేష్, స్వరూప దంపతుల వివాహ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి మండల సెక్రెటరీ శంకర్, శోభన్, మోహన్,పరమేష్, తదితరులు,పాల్గొన్నారు



# గ్రామం మధ్యలోనే ప్రభుత్వ శాఖల భవనాలు ఉండేలా చూసుకోవాలి

**ఎక్కడో ఊరికి దూరంగా ఊరి బయట కడితే ప్రజలకు ఉపయోగకరం కాదు**

**నూతనంగా మంజూరైన రోడ్ల పనుల్లో స్థానికులను భాగస్వామ్యులను చేస్తూ ప్రమాదపు మూలమలుపు లేకుండా నిర్మించాలి**

**. పంచాయతీరాజ్ రోడ్లు భవనాల అభివృద్ధి పై సమీక్షలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**





సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్ 21,(నిజం చెపుతాం): మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 161 గ్రామపంచాయతీలలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించే గ్రామపంచాయతీ భవనాలు అంగన్వాడి భవనాలు ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల భవనాల స్థితి ఎలా ఉంది.ఎక్కడెక్కడ నూతన భవనాలు నిర్మించాలి,నిర్మాణంలో ఉన్న భవనాల ప్రగతి,ఇటీవల నూతనంగా మంజూరైన పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణం ఎలా ఉండాలనే దానిపై మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి,గ్రామపంచాయతీల భవనాలను ఆయా జనాభాలను బట్టి గ్రేడ్లుగా విభజించి అంచనాలు రూపొందించాలన్నారు.ప్రతి మండల హెడ్ క్వార్టర్ లో ఉన్న గ్రామపంచాయతీ భవనాలను మునుగోడు క్యాంపు కార్యాలయం మాదిరి గా ఉండేలా అభివృద్ధి చేయాలన్నారు. రాబోయే కాలంలో జనాభా పెరుగుదలకు అనుగుణంగా ఈ గ్రామపంచాయతీ భవనాల నిర్మాణాలు ఉండాలని సూచించారు.గ్రామపంచాయతీ భవనాలు,అంగన్వాడీ భవనాలు, ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర భవనాలు గ్రామ మధ్యలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రదేశాలను ఎంపిక చేసి ఆ తర్వాతే నిర్మాణాలు చేపట్టాలన్నారు.ఒకవేళ గ్రామం మధ్యలో స్థలం దొరకని సందర్భంలో అవసరమైతే అందుబాటులో ఉన్న స్థలాన్ని కొనుగోలు చేసైన భవనాలను నిర్మించాలన్నారు.మునుగోడు నియోజకవర్గంలో మంజూరైన 58 పంచాయతీరాజ్ శాఖ రోడ్ల పనుల్లో స్థానికులను భాగస్వామ్యం చేస్తూ ప్రమాదపు మూలమలుపులు లేకుండా నేరుగా నాణ్యత గా ఉండేలా నిర్మాణాలు చేపట్టాలన్నారు.ప్రభుత్వం నుండి నిధులు తీసుకొచ్చే బాధ్యత నాదని నిర్మాణాలు నాణ్యతగా ప్రజలకు అవసరం వచ్చే విధంగా చూసే బాధ్యత మీదని వీలైనంత తొందరగా అన్ని పనులకు అంచనాలు రూపొందించి నివేదిక ఇవ్వాలని అధికారులను కోరారు.ఈ సమీక్ష సమావేశంలో నల్గొండ పంచాయతీ రాజ్ శాఖ ఈఈ గిరిధర్, డిఇ భాలుచందర్,డి ఈ నాగేశ్వరరావు,ఏఈలు పాల్గొన్నారు..

# భువనగిరిలో వరి కొనుగోలు కేంద్రాల ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం





**- రైతుల కోసం ప్రభుత్వం అండగా ఉంటుంది.**

**- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: ఏప్రిల్ 21(నిజం చెపుతాం)భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మంగళవారం భువనగిరి మండల పరిధిలోని వడపర్తి,హన్మాపురం గ్రామాలతో పాటు హుస్సేనాబాద్,బస్వాపూర్, చందుపట్ల,వీరవెల్లి గ్రామాల్లో ఐకేపీ,పాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తోందని తెలిపారు. పంజాబ్,హర్యానా రాష్ట్రాల కంటే తెలంగాణలో అధిక స్థాయిలో ధాన్యం ఉత్పత్తి అవుతున్నదని పేర్కొంటూ, ఇది రాష్ట్ర రైతుల కృషికి నిదర్శనమని అన్నారు. రైతులు తమ పంటను మధ్యవర్తుల వద్ద కాకుండా నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధరకు విక్రయించుకోవాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా జరిగేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన ఆదేశించారు. అనంతరం వడపర్తి గ్రామంలోని ఐకేపీ ప్రాంగణంలో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,డైరెక్టర్లు,ప్రజాప్రతినిధులు,అధికారులు,రైతులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల్లో స్థానిక కళాకారులకు అవకాశం ఇవ్వాలి: సిపిఐ

ఆలేరు ఏప్రిల్ 21 (నిజం చెపుతాం)యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలలో తెలంగాణ ప్రజానాట్యమండలి స్థానిక కళాకారులకు ప్రదర్శనలలో అవకాశం కల్పించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి కోరారు.ఈ మేరకు సిపిఐ ప్రతినిధి బృందం ఆలేరు ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వినతి పత్రం సమర్పించింది.ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజానాట్యమండలి కళాకారులు సమాజ సమస్యలను ప్రతిబింబిస్తూ ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నారని తెలిపారు.అలాంటి కళాకారులకు బ్రహ్మోత్సవాల వేదికపై అవకాశాలు కల్పిస్తే సంప్రదాయ కళలకు ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు.యాదగిరిగుట్ట




కొండపై ఉన్న స్థానిక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా,వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.కళాకారుల కోసం గుర్తింపు కార్డులు,హెల్త్ కార్డులు ఇవ్వడం,కోలాట మరియు జానపద కళాబృందాలకు సబ్సిడీ రుణాలు కల్పించడం,ప్రతి కళాకారునికి నెలకు రూ.6000 పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి చెక్క వెంకటేష్,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మోడరన్ జూనియర్ కాలేజ్ టాపర్స్ ని అభినందించిన కలెక్టర్ మహేష్ కుమార్



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. ఏప్రిల్ 21..నిజం చెపుతాం న్యూస్...ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లా పరిధిలో రికార్డు స్థాయి మార్కులు సాధించి ప్రతిభ చాటిన రామచంద్రపురం మోడరన్ జూనియర్ కాలేజీ విద్యార్థులను జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ మంగళవారం అమలాపురం కలెక్టరేట్ నందు అభినందించారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో 990 మార్కులు సాధించిన పి.వి.వి.ఎస్.ఎస్.ఎస్.సంజన, సీనియర్ ఇంటర్ బైపీసీ లో 987 మార్కులు సాధించినకె.గీతాశ్రీ,,ఎ.ఎస్.ఎస్.ఆర్ ప్రసన్న, అలాగే జూనియర్ ఇంటర్ ఎంపీసీలో 466 మార్కులు సాధించిన ఎస్. దిలీప్ శ్రీ వీరవెంకట్ ని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అత్యుత్తమ బోధన అందజేస్తున్న మోడరన్ విద్యాసంస్థల అధినేత జి.వి.రావు అభినందనీయులని పేర్కొన్నారు.ప్రత్యేకించి బాలిక విద్యావ్యాప్తికి జి. వి.రావు చేస్తున్నకృషి ఆదర్శనీయమన్నారు. అనంతరం జి. వి.రావు మాట్లాడుతూ..గత 48 విద్యా వసంతాలుగా గ్రామీణ ప్రాంతాలలో మట్టిలో మాణిక్యాల వంటి విద్యార్థులను మోడరన్ విద్యాసంస్థలు తీర్చిదిద్ది వెలుగులోకి తీసుకురావటం సంతోషంగా ఉ ందన్నారు. ఈ విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాలు తమపై మరింత బాధ్యతను పెంచాయన్నారు.

# చిన్నపిల్లలకు పౌష్టికాహారం చాలా అవసరం

## - సూపర్వైజర్ ఎం లక్ష్మి దేవి



అనంతగిరి ఏప్రిల్22 నిజం చెపుతాం ( న్యూస్) : అల్లూరి సీతారామరాజు జిల్లాఅనంతగిరి మండలంలోని లంగు పర్తి అంగన్వాడి సెంటర్ నందు లంగు పర్తి సెక్టర్ సూపర్వైజర్ ఎం. లక్ష్మి దేవి, ఆధ్వర్యంలో పోషణ పక్వాడ- 2026 కార్యక్రమాన్ని ఎం. లక్ష్మి దేవి మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ లక్ష్మి దేవి మాట్లాడుతూ రెండవ థీమ్ నుండి 0-మూడు సంవత్సరంల పిల్లల మెదడు అభివృద్ధికి ప్రారంభ దశ ప్రేరణ మీద తల్లిలకు అంగన్వాడీ వర్కర్లకు అవగాహన కల్పించారు. 0-మూడు పిల్లల మెదడు మనం చేసే ప్రేరణ బట్టి తల్లి గర్భిణీగా ఉన్నప్పటి నుండిపౌష్టికాహారం తీసుకోవడం సెల్ ఫోన్లు వినియోగించకుండా ఉండటం వలన జంక్ ఫుడ్ తీసుకోకుండా ఉండటం వల్ల పుట్టిన నుండి పిల్లలలో ప్రేరణ జరగడం వల్ల మెదడు అభివృద్ధి అనేది 85 శాతం అభివృద్ధి అనేది జరుగుతుందని తెలియజేశారు. అంగన్వాడి సెంటర్ నుంచి వస్తున్న ఆహారాన్ని ఎలా వినియోగించుకోవాలో తల్లులకి తెలియజేసారు. అలాగే గృహ సందర్శన ద్వారా పిల్లలకు అదనపాహారాన్ని అందించడం పిల్లల్లో ప్రేరణ కలిగించడం పుట్టిన నుండి రెండు సంవత్సరాల వరకు ప్రతి మెయిల్ స్టోన్ నెలల బట్టి జరుగుతున్నాయా లేవని గమనించడం ద్వారా పిల్లల్లో అభివృద్ధి అనేది జరుగుతుందన్నారు. ప్రతి అంగన్వాడి వర్కర్ హోమ్ విజిట్లు కచ్చితంగా చేసి తల్లిలకు తగిన అవగాహన కల్పించాలని తెలియజేయడమైనది

ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు సచివాలయం సిబ్బంది, మహిళా పోలీస్ నీల,అంగన్వాడి వర్కర్స్, ఎ ఎన్ ఎం లీలావతి,లబ్ధిదారులు గర్భిణీ బాలింతలు,తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో వరి కొనుగోలు కేంద్రాల ప్రారంభం



వేములవాడ ఏప్రిల్ 21 ( నిజంచెపుతాం )రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మరియు పట్టణ పరిధిలోని శాత్రాజ్‌పల్లి గ్రామంతో పాటు వట్టెంల, ఫాజుల్‌నగర్, నమిలిగుండుపల్లె, చెక్కపల్లి, అచ్చన్నపేట, వెంకటంపల్లి, నూకలమర్రి, మర్రిపల్లి, హనుమాజీపేట, బొల్లారం, మల్లారం గ్రామాలలో మంగళవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరకు విక్రయించుకోవాలని, కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా మరియు సజావుగా నిర్వహిస్తామని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ మరియు, మండల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ డైరెక్టర్లు, ఖమ్మం గణేష్ శంకర్ పర శరం సర్పంచులు, ఉప సర్పంచులు, కౌన్సిలర్లు, సంగస్వామి కరుణాకర్ వార్డు సభ్యులు, వివిధ విభాగాల అధ్యక్షులు, రైతులు, మహిళలు, యువకులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

.

# బోయినిపల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.



వేములవాడ ఏప్రిల్ 21 ( నిజంచెపుతాం )గ్రామాల్లో సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలిమంగళవారం రోజున బోయినపల్లి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదవుతున్న కేసుల వివరాలు,రికార్డులను సమగ్రంగా పరిశీలించి,కేసుల దర్యాప్తులో ఎటువంటి అలసత్వం ప్రదర్శించకుండా, పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి,చట్టపరంగా నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లపై,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై నిఘాను కఠినతరం చేయాలని, శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ సమగ్ర భద్రతను పరిరక్షించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా అధికారులు గ్రామాలను నిరంతరం సందర్శిస్తూ ప్రజలతో మమేకమై సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. తెలియని కాల్స్, మెసేజ్‌లు, లింకులు, ఓటీపీలను ఎవరితోనూ పంచుకోవద్దని ప్రజలకు తెలియజేయాలని సూచించారు.

రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తు రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని, వాహనదారులుకు హెల్మెట్ , సిట్‌బెల్ట్ వినియోగం,మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే అనర్థాలు,మైనర్ డ్రైవింగ్ లపై అవగాహన కల్పించాలని ఆదేశించారు.ప్రజలకు నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరిస్తూ సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రజలను, వ్యాపారస్తులను, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేస్తూ సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు.స్టేషన్ పరిధిలో గంజాయి,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు అరికట్టేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఎస్పీ వెంట డిఎస్పీ శ్రీనివాసులు,సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ రమాకాంత్, సిబ్బంది ఉన్నారు.

# మర్రిగడ్డ పుస్తెలతాడు చోరీ చేసిన వ్యక్తి రిమాండ్



వేములవాడ ఏప్రిల్ 21 ( నిజంచెపుతాం )పుస్తెలతాడు, ఫోన్ చోరీ చేసిన వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు చందుర్తి ఎస్సై జె. రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామానికి చెందిన భైరగోని అనిత అనే మహిళకు చెందిన 2.5 తులాల పుస్తెలా తాడు, సెల్ ఫోన్ ను 24.09.2025 రోజున తెల్లవారుజామున ఇంట్లో చొరబడి గుర్తు తెలియని వ్యక్తి దొంగతనం చేసినట్లు ఇచ్చిన ఫిర్యాదు తో కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా, అదే మరిగడ్డ గ్రామానికి చెందిన గసికంటి మహేందర్ అనే వ్యక్తి దొంగతనం చేసినట్లు నిర్ధారించారు. విచారణలో సనుగుల కు చెందిన తన బంధువు జలపతి సహాయం తో అతడు ముత్తుడ్ ఫైనాన్స్ లో పెట్టి 2 లక్షల 40 వేల రూపాయల లోన్ తీసుకున్నట్లు తెలిపాడు. కేసు విచారణలో చకచక్యంగా వ్యవహరించిన కానిస్టేబుల్ రవి ని ఎస్సై రమేష్ ప్రత్యేకంగా అభినందించారు.

# ఏప్రిల్ 27 నుండి పాలిస్టర్ వస్త్ర ఉత్పత్తి బంద్..

## నిరవధిక సమ్మెకు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ పిలుపు



వేములవాడ ఏప్రిల్ 21 ( నిజంచెపుతాం )కూలీ పెంచకుంటే పోరాటం తప్పదు: పాలిస్టర్ వస్త్ర వ్యాపార భవనం వద్ద కార్మికుల దీక్షసిరిసిల్లలో పాలిస్టర్ వస్త్రానికి కూలీ పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ నెల ఏప్రిల్ 27 నుండి నిరవధిక సమ్మె చేపట్టాలని పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ముశం రమేష్ పిలుపునిచ్చారు. సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో పాలిస్టర్ వస్త్ర వ్యాపార భవనం వద్ద పవర్లూమ్, వార్పిన్, వైపని ఆసాముల సంఘాల ఆధ్వర్యంలో ఒకరోజు దీక్ష నిర్వహించారు. ఈ దీక్షను ముశం రమేష్ ప్రారంభించి మాట్లాడారు.

యజమానులు పాలిస్టర్ వస్త్రానికి కూలీ పెంపు పట్ల పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, అందుకే అందరి సమక్షంలో సమ్మెకు వెళ్లాలని నిర్ణయించామని ఆయన తెలిపారు. నిత్యవసర వస్తువుల ధరలు, మిల్ స్టోర్ ధరలు 100 శాతం పెరిగినప్పటికీ, గత నాలుగేళ్లుగా కూలీ పెరగకపోవడం వల్ల కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన పోషకాహారం లేక కార్మికులు అనారోగ్యాలకు గురవుతున్నారని, చాలామంది ఈ వృత్తిలో బతకలేక ఇతర పనులకు వెళ్తున్నారని పేర్కొన్నారు.

యజమానులు ఇప్పటికైనా స్పందించి కార్మికుల, ఆసాముల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఏప్రిల్ 27 నుండి ప్రారంభమయ్యే సమ్మెలో పాలిస్టర్ వస్త్రంతో పాటు ప్రభుత్వ వస్త్రాల ఉత్పత్తిని కూడా నిలిపివేస్తామని స్పష్టం చేశారు. ఈ దీక్షలో జిల్లా అధ్యక్షులు కోడం రమణ, సిరిసిల్ల రవి, సిరిమల్లె సత్యం, కుమ్మరికుంట కిషన్, ఉడుత రవి, ఎలిగేటి శ్రీనివాస్, ఆడెపు మోహన్, బాస శ్రీధర్, స్వర్గం శేఖర్, రాజు బెజ్జగం సురేష్, సబ్బని చంద్రకాంత్, అన్నదాస్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ బద్దిపోచమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు.. బోనాలతో కిక్కిరిసిన క్యూలైన్లు



వేములవాడ ఏప్రిల్ 21 ( నిజంచెపుతాం )వేములవాడ క్షేత్రంలో భక్తుల సందడి నెలకొంది. శ్రీ రాజరాజేశ్వర స్వామివారి అనుబంధ దేవాలయమైన బద్ది పోచమ్మ అమ్మవారి ఆలయం మంగళవారం భక్తులతో కిక్కిరిసిపోయింది. సోమవారం శివయ్యను దర్శించుకున్న భక్తులు, మంగళవారం ఆనవాయితీ ప్రకారం అమ్మవారిని దర్శించుకోవడంతో ఆలయ పరిసరాలు భక్తులతో రద్దీగా మారాయి. తెల్లవారుజాము నుండే భక్తులు భక్తిశ్రద్ధలతో నైవేద్యాలు వండి, బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వేములవాడ పట్టణ వీధులన్నీ బోనమెత్తిన భక్తులతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. భారీగా తరలివచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# మంచు పర్వతాలపై కూచిపూడి నృత్యం హర్షణీయం.

## ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి.



నిర్మల్ ఏప్రిల్ 21: (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం):నిర్మల్ పట్టణం భాగ్యనగర్ కు చెందిన వరణ్య అనే చిన్నారి 4000 అడుగుల ఎత్తైన మంచు పర్వతంపై -4 శీజ లో కూచిపూడి నృత్యం చేయడం గొప్ప విషయమని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చిన్నారిని అభినందించి శాలువాతో సత్కరించారు. జమ్మూ కాశ్మీర్ లోని బారాముల జిల్లా గుల్మార్గ్ ప్రాంతంలోని ఆఫర్వాత్ పర్వతంపై "శ్రీ విఘ్నరాజం భజే" అంటూ కూచిపూడి నృత్యం చేయడం జరిగిందని, రాబోవు రోజుల్లో మరిన్ని ప్రదర్శనలు ఇచ్చి నిర్మల్ కీర్తి ప్రతిష్టను ప్రపంచ దేశాలకు చాటాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఖమ్మం సురేందర్, మాజీ ఎంపీపీ రమేష్, నాయకులు రాజేశ్వర్, జీవన్ రెడ్డి, మల్లేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, చీఫ్ ఎలెక్టోరల్ కార్యాలయ అధికారులు





నిర్మల్ ఏప్రిల్ 21: (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం): కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాం కేంద్రాన్ని మంగళవారం, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, చీఫ్ ఎలెక్టోరల్ కార్యాలయ ఈవీఎం రాష్ట్ర నోడల్ అధికారి బి. హరిసింగ్ లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని రిజిస్టర్లను, సీసీ కెమెరాల పనితీరు పరిశీలించారు. పోలీసు సిబ్బంది నిరంతరం మెరుగైన భద్రతను నిర్వహించాలని తెలిపారు. ఎల్లప్పుడు అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈవీఎం గోదాం తనిఖీలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అధికారులు సర్ఫరాజ్, రాజశ్రీ, బిజెపి, టీడీపీ, ఆమ్ ఆద్మీ, ఎంఐఎం పార్టీల ప్రతినిధులు కోరిపల్లి శ్రవణ్ రెడ్డి, సిరికొండ రమేష్, హైదర్, మజార్, ముజాయిద్ అలీ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వారసంతకు వచ్చేవారి దాహార్తిని తీరుస్తున్న పి.సి.ఆర్ ఫౌండేషన్!!



జన్నారం,ఏప్రిల్ 21,(నిజం చెపుతాం న్యూస్)ఎండలు మండుతున్న వేళ బాటసారుల దాహార్తిని తీర్చేందుకు జన్నారం మండల కేంద్రంలో పి.సి.ఆర్ పూర్ణచంద్రావు ఫౌండేషన్ అభినందనీయమైన కార్యక్రమాన్ని చేపట్టింది.గత మూడు వారాలుగా ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న మజ్జిగ పంపిణీ కార్యక్రమం నేడు విజయవంతంగా మూడో వారానికి చేరుకుంది.మంగళవారం జన్నారంలో వారసంత కావడంతో పరిసర గ్రామాల నుండి ప్రజలు భారీగా తరలివస్తుంటారు.పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా,సంతకు వచ్చే ప్రజలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఈ మజ్జిగ పంపిణీని చేపట్టినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ తెలిపారు.సామాజిక బాధ్యతగా ఈ సేవను కొనసాగిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి జన్నారం ప్రెస్ క్లబ్ ప్రతినిధులు మరియు స్థానిక నాయకులు పాల్గొని స్వయంగా ప్రజలకు మజ్జిగను పంపిణీ చేశారు.ఎండ వేడిలో సేదదీర్చేలా చల్లని మజ్జిగను అందిస్తున్న ఫౌండేషన్ సభ్యుల కృషినీ,వారి సేవా గుణాన్ని స్థానిక ప్రజలు మరియు ప్రయాణికులు అభినందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో జన్నారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాజుల లింగన్న గౌడ్,ప్రధాన కార్యదర్శి జాడి వెంకట్,పూదరి సత్యనారాయణ,తాటికొండ శ్రీనివాస్,తాళ్ల పెల్లి రాజేశ్వర్,యూసుఫ్ బాయ్ మరియు పి.సి.ఆర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# అంగన్ వాడి టీచర్లకు ఫోన్లు అందజేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

ఇచ్చోడా, ఏప్రిల్ 21 2026 (నిజం చెపుతాం ప్రతినిధి)రాష్ట్ర ప్రభుత్వం ఐసీడీఎస్ ప్రాజెక్టు కింద అంగన్ వాడి టీచర్లకు అందజేస్తున్న 5జి ఫోన్లను ఈరోజు నెరడిగొండ మండల కేంద్రంలో నియోజకవర్గంలోని బోథ్, సోనాల, ఇచ్చోడ, నెరడిగొండ, బజార్ హత్నూర్, సిరికొండ మండలాలకు చెందిన 289 మంది అంగన్ వాడి టీచర్లకు, సూపర్ వైజర్లకు, బ్లాక్ కోఆర్డినేటర్లకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఫోన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ... సెల్ ఫోన్లు ఇవ్వడం బానే ఉంది కాని, ప్రభుత్వం అంగన్ వాడిలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీవీ ఇంచార్జి వినూత్న, బ్లాక్ కోఆర్డినేటర్ శివాజీ, మండల సూపర్ వైజర్లు లలిత, మంజుల,



విమల, మౌనిక, జంగుబాయి, సుమలత మరియు అంగన్ వాడి టీచర్లు పాల్గొన్నారు.

# అకాల వర్షం కారణంగా తడిసిన ప్రతీ గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలి

ఇచ్చోడ, (బోథ్) ఖజూతీఅశ్రీ 21 2026 (నిజం చెపుతాం ప్రతినిధి)తడిసిన జొన్నలను పరిశీలించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్,బోథ్ మండలంలోని ధన్నూర్ గ్రామంలో కురిసిన అకాల వర్షం కారణంగా తడిసిన జొన్న కుప్పలను మంగళవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతులతో మాట్లాడి వారికి ధైర్యం కల్పించారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతోనే రైతులు నష్టపోతున్నారని అన్నారు. అకాల వర్షం కారణంగా తడిసిన ప్రతీ గింజను ప్రభుత్వం బేషరతుగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వీరి వెంట మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# తిమ్మాపూర్‌లో ఉపాధి హామీ పనులు ప్రారంభం!!

జన్నారం,ఏప్రిల్ 21,(నిజం చెపుతాం న్యూస్)గ్రామ అభివృద్ధిలో భాగంగా ఉపాధి హామీ పథకం పనులను తిమ్మాపూర్ గ్రామంలో మంగళవారం ప్రారంభించారు.గ్రామ సర్పంచ్ సంగీత రవినాయక్ ముఖ్య అతిథిగా హాజరై,పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులను మొదలుపెట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..గ్రామంలోని కూలీలకు స్థానికంగానే పని కల్పించడమే లక్ష్యంగా ఈ పనులను చేపట్టినట్లు తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.పనుల్లో నాణ్యత పాటించాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి లావణ్య మాట్లాడుతూ..కూలీలు తమ జాబ్ కార్డులను వెంట తెచ్చుకోవాలని,పని ప్రదేశంలో ఎండ తీవ్రత దృష్ట్యా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో



గ్రామస్తులు, ఉప సర్పంచ్ వేముల నాగేష్,కార్యదర్శి లావణ్య,ఫీల్డ్ అసిస్టెంట్ భూమయ్య,వార్డు సభ్యులు శివశంకర్,వంశీ కృష్ణ,మల్లేష్,తిరుపతి మరియు ఉపాధి హామీ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ గూటికి చేరిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొమ్మడి సంజీవ్

ఇచ్చోడా, ఏప్రిల్ 21 2026 (నిజం చెపుతాం ప్రతినిధి)సొంత గూటికి చేరిన గెడం తులసిరాం,బజార్ హత్నూర్ మండలంలో మారుతున్న రాజకీయ సమీకరణాలు

రోజు రోజుకూ కాళీ దిశగా కాంగ్రెస్ పార్టీ,బజార్ హత్నూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఆదర్శ రైతు, మాజీ మున్నూరుకాపు అధ్యక్షులు బొమ్మడి సంజీవ్, మంగళవారం రోజు అధికార కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అదేవిధంగా గెడం తులసిరాం, తిరిగి సొంత గూటికి చేరారు. వీరికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మంగళవారం గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు,

ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ... బొమ్మడి సంజీవ్, తన గెలుపు కోసం గతంలో కష్టపడ్డారని పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. మళ్ళీ కలిసి పని చేసే రోజులు వచ్చాయని, బజార్ హత్నూర్ మండలంలో కాంగ్రెస్ ఖాళీ దిశగా



బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కష్టపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్, సర్పంచ్ సాయన్న, ఉప సర్పంచ్ కొంగర్ల రాజన్న, బీఆర్ఎస్ నాయకులు చట్ల వినిల్, తరుణ్, ఇచ్చొడ మాజీ ఎంపీపీ ప్రీతం రెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ నానక్ సింగ్, సర్పంచ్ రమేష్ తదితరులు ఉన్నారు.

# ఆత్మీయ భరోసా అమలు చేయాల్సిందే -- వ్యకాస నేత నాగేశ్వరరావు డిమాండ్

సింగరేణి, ఏప్రిల్ 21 (నిజం న్యూస్):భూమిలేని పేదలకు "ఇందిరమ్మ ఆత్మీయ భరోసా" పేరుతో ఆశలు చూపిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీలను సక్రమంగా అమలు చేయడంలో విఫలమైందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు. మంగళవారం సింగరేణి మండలంలోని ఉపాధి హామీ పని ప్రదేశాల్లో వ్యకాస ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల ముందు పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డి భూమిలేని 22 లక్షల వ్యవసాయ కూలీలకు ఆత్మీయ భరోసా అమలు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడాది గడిచినా ఆన హామీ అరకొరగా మాత్రమే అమలవుతోందని విమర్శించారు.

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వీబీజీ రాంజీ విధానంతో పేదలు ఉపాధి అవకాశాల నుంచి దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి బడ్జెట్‌లో ఉపాధి హామీకి నిధులు తగ్గుతున్నాయని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరచడం సరికాదన్నారు. కేంద్రం 60% నిధులు మాత్రమే విడుదల చేసి, మిగిలిన 40% రాష్ట్రాలపై భారం మోపడం అన్యాయమని అన్నారు. యూపీఏ-1 ప్రభుత్వం 2005లో అమలు చేసిన చట్టాన్ని యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.

ఎండల తీవ్రతతో ఉపాధి కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పని ప్రదేశాల్లో రోజుకు రెండుసార్లు ఫోటోలు తీసే విధానాన్ని రద్దు చేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని, పని ప్రదేశాల్లో టెంట్లు, మంచినీళ్లు, మెడికల్ కిట్ వంటి మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.

వ్యకాస సర్వేలో బయటపడిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వ్యకాస మండల అధ్యక్షుడు యనమనగండ్ల రవి, కార్యదర్శి కేసగాని ఉపేందర్, నాయకులు పాసిని నాగేశ్వరరావు, చల్లా మల్లమ్మ, షేక్ సైదులు, కరపాటి అరుణ, మద్దెల నాగయ్య, అన్నారపు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# సీపీఆర్‌తో శిశువుకు జీవం... వైద్యుడి అంకితభావం గొప్పది

సింగరేణి ఏప్రిల్ 21 (నిజం న్యూస్):

మరణ అంచున ఉన్న ప్రాణాన్ని తిరిగి కాపాడటం వైద్య వృత్తి యొక్క మహోన్నతతను ప్రతిబింబించే ఘనత. ఈ మాటలను సాక్షాత్కారం చేస్తూ ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలో జరిగిన ఘటనలో వైద్యుల అంకితభావం మరోసారి వెలుగులోకి వచ్చింది.

గుండాల మండలం నాగారం గ్రామానికి చెందిన నవీన్ కుమారుడు అభినేహన్ (3 నెలలు) ఆదివారం మధ్యాహ్నం గుండె స్పందన, శ్వాస లేకుండా అత్యంత క్లిష్ట పరిస్థితిలో ఆసుపత్రికి తరలించబడ్డాడు. చిన్నారి పరిస్థితి చూసి కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.

ఈ సమయంలో డాక్టర్ అజ్మీర భగత్ సింగ్ మరియు వైద్య సిబ్బంది అసాధారణ సమయస్ఫూర్తి చూపారు. అత్యవసరంగా చికిత్స ప్రారంభించి, వరుసగా మూడు సైకిల్స్ సీపీఆర్ నిర్వహించారు. అవసరమైన అడ్రినలిన్ వంటి ఔషధాలను అందిస్తూ సుమారు గంటన్నరపాటు నిరంతర ప్రయత్నం చేశారు. చివరకు చిన్నారి గుండె మళ్లీ స్పందించడం ప్రారంభించింది.

తదుపరి చికిత్సలో భాగంగా చిన్నారి శ్వాస కొనసాగేందుకు ఈటీ ట్యూబ్ అమర్చడం, అంబు బ్యాగ్ ద్వారా శ్వాస అందించడం, రక్త ప్రసరణ మెరుగుపరచేందుకు డోపమైన్, డోబ్యూటమైన్ వంటి ఔషధాలు ఇవ్వడం జరిగింది. అనంతరం మెరుగైన వైద్యం కోసం చిన్నారిని ఖమ్మం ఆసుపత్రికి



తరలించారు.

డాక్టర్ భగత్ సింగ్ మరియు నర్సింగ్ సిబ్బంది చూపిన అంకితభావం, నిబద్ధత ఒక అమూల్యమైన ప్రాణాన్ని కాపాడింది. "వైద్యో నారాయణో హరి" అన్న సుభాషితం మరోసారి నిజమైంది.

ఈ సంఘటన వైద్యులపై సమాజంలో విశ్వాసాన్ని మరింత బలపరిచింది. చిన్నారికి ప్రాణం పోసిన డాక్టర్ అజ్మీర భగత్ సింగ్‌కు కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# చిన్నాకట్టుగూడెంలో బోర్ ద్వారా తాగునీటి సమస్య పరిష్కారం

సింగరేణి ఏప్రిల్ 21 (నిజం న్యూస్):గుంపెల్లగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని చిన్నాకట్టుగూడెం గ్రామంలో గత కొంతకాలంగా కొనసాగుతున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన గౌరవ సర్పంచ్ శ్రీమతి గుగులోత్ కృష్ణవేణి -- వీరబాబు సమయోచితంగా స్పందించి చర్యలు తీసుకున్నారు.

వారి చొరవతో, స్వచ్ఛంద సేవ ఫౌండేషన్ సహకారంతో గ్రామంలో




కొత్త బోర్ వేయించడంతో తాగునీటి సమస్యకు గణనీయమైన ఉపశమనం కలిగింది. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజలకు అవసరమైన తాగునీటి సౌకర్యం అందుబాటులోకి వచ్చింది.

ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ సంతోష్ నాయక్, ఉపసర్పంచ్ శంకర్, వార్డ్ సభ్యుడు రమేష్, అలాగే గ్రామస్తులు రాములు, లక్ష్మణ్, భద్రు తదితరులు పాల్గొని తమ వంతు సహకారం అందించారు.

గ్రామ ప్రజల సంక్షేమం కోసం పంచాయతీ తీసుకున్న ఈ చర్యపై గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ, కృతజ్ఞతలు తెలిపారు.

# వేసవిలో జాగ్రత్తలు పాటిద్దాం ఎండ తీవ్రత నుండి సురక్షితంగా ఉందాం

### సుబ్లేడు గ్రామ వాసులకు మండల ప్రజలకు సూచన

తిరుమలాయపాలెం ఏప్రిల్ 21 నిజం చెప్పుతం న్యూస్,,ఎండాకాలం ఎండల తీవ్రతపై, ఎక్కువగా ఉన్న రోజుల్లో గొడుగు తప్పనిసరిగా వాడాలి దూదితో నేయబడిన తెలుపు లేతరంగు పలుచటి కాటన్ వస్త్రాలను ధరించాలి,అని సుబ్లేడు పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి.వసుంధర,మంగళవారం మండల ప్రజలకు సూచించారు అనంతరం బహిరంగ ప్రదేశాలలో నెత్తికి టోపీ లేదా రుమాలు పెట్టుకోవాలి,

ఉప్పు కలిపిన మజ్జిగ,గ్లూకోజు కలిపిన నీరు ఓరల్ రీ హైడ్రేషన్ ద్రావణము ఓఆర్ఎస్ గ్లూకోస్ తీసుకోవాలి వడదెబ్బకు గురైన వారిని వెంటనే చల్లటి ప్రదేశానికి తరలించాలిచల్లటి నీటిలో



ముంచిన గుడ్డతో శరీరం అంతా తుడవాలిబాధితులని ఫ్యాను క్రింద ఉంచాలి సదరు వ్యక్తి ఆరోగ్య పరిస్థితిలో ఆశించిన మార్పు లేనిచో మీ సమీపంలో ఉన్నా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొని రాగలరని,సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి.వసుంధర మండల ప్రజలకు,గ్రామస్తులకు వేసవికాలంలో ఎండల తీవ్రత పై తగు జాగ్రత్త పాటించాలని సుబ్లేడు మండల ప్రజలకు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు,

# ఇందిరమ్మ గృహ నిర్మాణం పై వివాదం

**జల్లేపల్లి పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేసిన గాదరి మల్లేశం**

**మండల ప్రభుత్వ అధికారులకు చెప్పినా పట్టించుకోని వైనం,**

**జల్లేపల్లి కార్యదర్శి రమేష్ పై కలెక్టర్ చర్యలు తీసుకోవాలి**

**నాకు న్యాయం చేయండి,గాదరి మల్లేశం అనే వ్యక్తి ఆవేదన**



తిరుమలాయపాలెం ఏప్రిల్ 21 నిజం చెపుతాం న్యూస్,,తిరుమలాయపాలెం మండలం జల్లేపల్లి గ్రామంలో ఇందిరమ్మ గృహ నిర్మాణం విషయంలో మంగళవారం,వివాదం నెలకొంది. గ్రామానికి చెందిన గాదరి మల్లేశం తనకు చెందిన స్థలంలో అనుమతి లేకుండా నిర్మాణ పనులు చేపడుతున్నారని ఆరోపిస్తూ పంచాయతీ అధికారులను ఆశ్రయించారు.మల్లేశం తెలిపిన వివరాల ప్రకారం.జల్లేపల్లి గ్రామానికి చెందిన తన తల్లి గాదరి బుచ్చమ్మ,అనారోగ్యంతో ఉన్న సమయంలో ఆమెను తానే చూసుకున్నానని తెలిపారు. ఈ నేపథ్యంలో హౌస్ నెంబర్ 1-86కు చెందిన సుమారు 200 గజాల ఇంటి స్థలం మరియు కొంత వ్యవసాయ భూమిని తన పేరిట గిఫ్ట్ రూపంలో ఇచ్చినట్లు చెప్పారు. అప్పటి నుంచి ఆ ఇంటి స్థలంపై తనకే హక్కు ఉందని పేర్కొన్నారు.అయితే తన అన్న కుమారుడు గాదరి వెంకన్న తండ్రి రామస్వామి ఈ స్థలంలో ఇందిరమ్మ గృహ నిర్మాణం చేపట్టేందుకు పిల్లర్ల కోసం గుంతలు తవ్వినట్లు ఆయన ఆరోపించారు. ఈ విషయంపై తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే నిర్మాణ పనులు ప్రారంభించారని వాపోయారు.ప్రస్తుతం తాను జీవనోపాధి కోసం సూర్యాపేట జిల్లాలో ఆర్ఎంపీ వైద్య వృత్తి నిర్వహిస్తూ అక్కడే నివసిస్తున్నానని తెలిపారు. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శికి తెలియజేసినా ఇప్పటివరకు స్పందన లేదని పేర్కొన్నారు. కాబట్టి వివాదాస్పద స్థలంలో జరుగుతున్న నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని పంచాయతీ అధికారులను గాదరి మల్లేశం కోరుతున్నారు,

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్‌కు ఘన జన్మదిన శుభాకాంక్షలు



సింగరేణి ఏప్రిల్ 21(నిజం న్యూస్):జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నూతి సత్యనారాయణ గౌడ్ గారి జన్మదినం సందర్భంగా సింగరేణి మండలంలో శుభాకాంక్షల వెల్లువ కొనసాగుతోంది. ఈ సందర్భంగా గాదెపాడు గ్రామ సర్పంచ్ శ్రీ భూక్యా రంజిత్ కుమార్ ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.గ్రామ ప్రజల తరపున ఆయన మాట్లాడుతూ, నూతి సత్యనారాయణ గౌడ్ గారు విశిష్ట నాయకత్వ లక్షణాలతో పాటు ప్రజల పట్ల అంకితభావంతో సేవలందిస్తున్నారని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చూపుతున్న కృషి ప్రశంసనీయమని తెలిపారు.భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత స్థానాలను అధిరోహిస్తూ ప్రజాసేవలో మరింత విశేషంగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కారేపల్లి మండలంలోని పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కూడా తమ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయనకు దీర్ఘాయుష్షు, ఆరోగ్యం కలగాలని కోరుకున్నారు.

# ప్రమాదాల నివారణకు రేగుల గండి చెరువు వద్ద ఇనుపకంచే ఏర్పాటు చేయాలి

**జిల్లా కలెక్టర్ అంకిత్ కి ఐటీడీఏ పిఓ బి.రాహుల్ కి వినతి పత్రాలు అందజేసిన సామాజిక సేవకులు కర్నే బాబురావు**




భద్రాచలం ఏప్రిల్ 21(నిజం చెపుతాంన్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:మణుగూరు మండలం కూనవరం పంచాయతీ పరిధిలోని రేగుల గండి చెరువు వద్ద ప్రమాదాల నివారణకు చుట్టూ ఇనుప కంచే నిర్మించాలని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని పాఠశాలలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరుతూ మణుగూరుకు చెందిన సామాజిక సేవకులు కర్నే బాబురావు జిల్లా కలెక్టర్ అంకిత్ కి ఐ టి డి ఏ పి ఓ బి. రాహుల్ కి మంగళవారం వినతి పత్రాలు అందజేసినట్లు విలేకరులకు తెలిపారు, గత మూడు రోజుల క్రితం రేగుల గండి చెరువులో ప్రమాదవశాత్తు చనిపోయిన విద్యార్థి నక్క హర్షవర్ధన్ మృతి కన్నవారికి గర్భశోకాని మిగిల్చిందని ఈ సంఘటన తనను ఎంతగానో కలచివేసిందని తన వంతు కర్తవ్యంగా సమస్యను అధికారులు దృష్టికి తీసుకుని వెళ్ళినట్లు ఆయన తెలిపారు హర్షవర్ధన్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# కాంగ్రెస్ కమిటీ నాయకులుగా ఎన్నికైన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



భద్రాచలం ఏప్రిల్ 21(నిజం చెపుతాం న్యూస్) భద్రాది కొత్తగూడెం జిల్లా:దుమ్ముగూడెం మండలం,లక్ష్మీ నగరం గ్రామం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీ నాయకులుగా ఎన్నికైన వారి సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా పిలక వెంకట్రామిరెడ్డి ని,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శులుగా లంకా శ్రీనివాసు (అబ్బులు) ని, సీరపు అప్పల రెడ్డి ని, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్య నిర్వాహక సభ్యుడిగా గుర్రం వీరభద్రం,ని, సయ్యద్ మున్నా ఎన్నికైన సందర్భంగా శాలువాతో సత్కరించిన అభినందనలు తెలియజేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి వీరందరూ కష్టపడి పనిచేసి, మరోసారి రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగరవేసే విధంగా పనిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ దాడుల్లో పట్టుబడిన నారాయణపేట ఆర్డిఓ



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21 ( నిజం చెపుతాం)నారాయణపేట జిల్లాలో ఎక్కువ రోజులుగా పనిచేస్తున్న ఆర్డీవో రామచంద్రనాయక్ ఏసీబీ అధికారులు పట్టుబడ్డారు జిల్లా కేంద్రంలోని బాబా కాలనీ కార్యాలయంలో ఏసీబీ దాడులు కొనసాగుతున్నాయి. 25000 లంచం తీసుకుంటుండగా అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్టు సమాచారం కేసుపై డిఎస్పీ బాలకృష్ణ ఆధ్వర్యంలో విచారణ సాగుతుందని అధికారులు తెలిపారు

# గంట్లవెల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే..



షాద్ నగర్ ఏప్రిల్ 21( నిజం చెపుతాం); ఇది ఇందిరమ్మ గృహాలు మాత్రమే కాదు.. నిరుపేదల స్వప్నాలు.. ఎన్నో ఏళ్లుగా ఒక్క సొంతింటి కోసం కలలు కంటున్నా నిరుపేదలకు సొంతింటి కల సహకారం చేయాలని లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే చేయగలిగిన సాయమిది.. ఆ స్వప్నం ఈ రోజున సాకారం అవుతుంది.. అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూక్ నగర్ మండలం గంట్లవెల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు పూర్తయిన నేపథ్యంలో లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమాలకు మంగళవారం ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఐదువేలకు పైగా ఇండ్లు మొదటి విడత పూర్తి చేస్తున్నామని వివరించారు. భవిష్యత్తులో అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే 1978 నుంచి ఇప్పటివరకు నిరుపేదలకు సొంత గృహాలు నిర్మించి ఇచ్చిన ఘనతను సాధించిందని ఆయన వెల్లడించారు. సొంతింటి కల నిరుపేదలకు అంత తేలికగా నెరవేరదని, అందుకే అలాంటి వారిపై ప్రభుత్వం దృష్టి సారించిందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందించి గృహప్రవేశం చేయించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీడీవో బన్సీలాల్, మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బాలరాజు గౌడ్, దంగు శ్రీనివాస్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు..

# 5వఅంగన్వాడి కేంద్రంలో పోషణపక్ష కార్యక్రమం.



నేరేడుచర్ల, ఏప్రిల్ 21(నిజం చెపుతాం న్యూస్ ): పోషణ- పక్షంలో భాగంగా నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని మంగళవారం 5వ అంగన్వాడి కేంద్రంకి సూపర్వైజర్ ఎన్ రాజ్యలక్ష్మి పాల్గొని ప్రత్యేక సూచనలు అందించారు.గర్భవతులు ఎర్లీ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని పోషక విలువలు కలిగినఆహారం తీసుకోవాలి , తగినంత నిద్ర విశ్రాంతి, అవసరం అని మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే బిడ్డ -తల్లి ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు .11 వ వార్డు కౌన్సిలర్ షేక్ షాహిన్ పాల్గొని అంగన్వాడి విద్యార్థులకు పోషకాహారం అందరూ తప్పనిసరిగా తీసుకోవాలని తెలియజేశారు. ప్రీస్కూల్ పిల్లలకు అసెస్మెంట్ కార్డ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు పిల్లల తల్లిదండ్రులు ,అంగన్వాడి టీచర్ పుష్పవతి హాజరైనారు.

# ఇది హిందువుల సమైక్యతకు విజయం...






**- జిహెచ్ఎంసి అధికారులు కాంట్రాక్టర్ పై ఎఫ్ ఐ ఆర్ నమోదు...**

**- నూతన భవ్యమైన దేవాలయ స్వాగత తోరణం నిర్మాణానికి జిహెచ్ఎంసి అధికారులు...**

గండిపేట్ ఏప్రిల్ 21 (నిజం చెపుతాం): ఇది హిందువుల సమైక్యతకు విజయం అని బిజెపి గోల్కొండ జిల్లా అధ్యక్షుడు ఉమా మహేందర్ అన్నారు. సోమవారం నానల్ నగర్ లోని బజరంగ్ బాగ్ హనుమాన్ దేవాలయం రోడ్డుపై ఉన్న ప్రధాన ఆర్చిని సోమవారం కూల్చి వేయడంతో స్థానికంగా ఉద్రిక్తత నెలకొంది అయితే సంబంధిత అధికారులపై లంగర్ హౌస్ పోలీస్ స్టేషన్లో స్థానిక బిజెపి నాయకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదయింది ఈ క్రమంలో మంగళవారం గోల్కొండ జోన్ డీసీపీ చంద్రమోహన్ కార్యాలయంలో స్థానిక బిజెపి నాయకులతో పాటు జిహెచ్ఎంసి అధికారులు జరిగిన సంఘటనను నిజమని ఒప్పుకున్నారు. అయితే జిహెచ్ఎంసి అధికారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని కాంట్రాక్టు పై కూడా చర్యలు తీసుకుంటామని జిహెచ్ఎంసి గోల్కొండ జోనల్ కమిషనర్ ముకుంద రెడ్డి బిజెపి నాయకులకు హామీ ఇచ్చారు.అంతే కాకుండా పవిత్ర పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట స్థపతితో ఈ యొక్క స్వాగతం తోరణం నిర్మాణం జరుగుతుందని హామీ ఇచ్చారు. దేవాలయ ప్రాంగణానికి మొత్తం ప్రహరీ గోడ నిర్మానిస్తారని డిసిపి చంద్రమోహన్ సమక్షంలో హామీ ఇవ్వడంతో స్థానిక బిజెపి నాయకులు శాంతించారు. ఈ యొక్క స్వాగత్తోరణం కూల్చడంలో ప్రధాన పాత్ర వహించిన లాల్ సింగ్ అధికారికి శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందని బిజెపి నాయకులు పేర్కొన్నారు.

ఇలాంటి చర్యలు మరొకసారి జరగకుండా చూస్తామని జోనల్ కమిషనర్ హామీ ఇవ్వడం జరిగిందని,

యుద్ధ ప్రాతిపదికన స్వాగతతో పనులు కూడా ప్రారంభించడం జరిగిందని బిజెపి నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బిజెపి గోల్కొండ జిల్లా అధ్యక్షులు ఉమా మహేందర్, పార్టీ సీనియర్ నాయకులు ఇంద్రసేనారెడ్డి, గోవర్ధన్ లు మాట్లాడుతూ ఏలాంటి తప్పులు జరగకుండా తగు చర్యలు తీసుకుంటామని తమకు హామీ ఇచ్చారని నిర్మాణ పనులు కూడా వేగవంతంగా పూర్తి చేస్తామని జోనల్ కమిషనర్ తమకు హామీ ఇచ్చారని వారు పేర్కొన్నారు. అనంత కృష్ణ, నాగేందర్ ప్రకాష్ రెడ్డి, శ్రావణ్, బలవంత్, రాము, బాలాజీ లు ఉన్నారు.

# జనసేన పార్టీ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్..



**ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని..**

**చౌడమ్మ గుట్ట శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు..**

**చేసిన అఖిల భారత చిరంజీవి యువతఅధ్యక్షులు షాద్ నగర్ జనసేన పార్టీ సీనియర్ నాయకులు జరుపుల రాజు..**

ఫరూఖ్ నగర్ ఏప్రిల్ 21 నిజం చెపుతాం (శివ)షాద్ నగర్ చౌడమ్మ గుట్ట శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆశిశులు ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఎల్లవేళల ఉండాలని కోరుకుంటూ అఖిల భారత చిరంజీవి యువత వేవస్థాపక అధ్యక్షులు శ్రీరవణం స్వామి నాయుడు గారి ఆదేశాల మేరకు అఖిల భారత చిరంజీవి యువత జిల్లా అధ్యక్షులు షాద్ నగర్ జనసేన పార్టీ సీనియర్ నాయకులు జరుపుల రాజు నాయక్ ఆధ్వర్యంలో స్వామి వారికి 100 తమలపాకుల పూజ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు పవన్ కళ్యాణ్ ఆరోగ్యరీత్యా త్వరగా కోలుకోవాలని ఆయన తెలిపారు అలాగే రాజు నాయక్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గౌ శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారు ఆరోగ్యరీత్యా త్వరగా కోలుకోవాలని ప్రజా సేవ చేయాలని తెలిపారు అలాగే మ స్వామి నాయుడు గారు ఆదేశాలు మేరకు మరిన్ని సేవలు చేయాలని తెలిపారు అలాగే జనసేన మహేందర్ రెడ్డి మరియు శంకర్ గౌడ్ వారి స్ఫూర్తి తో జనసేన పార్టీ ప్రతి గ్రామంలో పార్టీ బలోపేతం చేయడానికి ముందుంటాం అలాగే పవన్ కళ్యాణ్ గారు ఆరోగ్యరీత్యా త్వరగా కోలుకోవాలని తెలంగాణ రాష్ట్రంలో సీనియర్ నాయకులు తో కలిసి చర్చించి సేవలు చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్. బాలరాజు. లింగం నాయక్. ప్రభు. బాబు. రవి.రాజేష్ నాయక్. శ్రీశైలం. శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు...



# మామిడిపల్లిలో వడదెబ్బ నివారణకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

**- ఆశా వర్కర్ సైదమ్మ ఆధ్వర్యంలో సర్పంచ్, వార్డ్ మెంబర్ల చేతుల మీదుగా రైతులు, అమానీలకు పంపిణీ**



నాగారం, ఏప్రిల్ 21. నిజం చెపుతాం నాగారం మండలం మామిడిపల్లి గ్రామంలోని ఐకెపి సెంటర్లో వడదెబ్బల నుండి రక్షణ కల్పించేందుకు అవగాహన కార్యక్రమంతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. గ్రామ ఆశా వర్కర్ మొల్కపురి సైదమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంబటి శ్రీనివాస్ మరియు వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైతులు, అమానీలు మరియు గ్రామ ప్రజలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు.ఎండాకాలంలో వడదెబ్బల నుంచి రక్షణ పొందడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కువగా నీరు తాగడం, అవసరమైనప్పుడు ఓఆర్ఎస్ ద్రావణం తీసుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు.గ్రామ ప్రజలు ఈ కార్యక్రమాన్ని స్వాగతిస్తూ, ఆరోగ్యంపై తీసుకున్న ఈ చర్యలు ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

# శివాలయంలో ఘనంగా ఆదిశంకరాచార్యులు జయంతి

మేళ్లచెరువు ఏప్రిల్ 21నిజం చెపుతాం మండల కేంద్రంలోని శ్రీ ఇష్టకామేశ్వరి సమేత స్వయంభు శంభు లింగేశ్వర స్వామి దేవస్థానం నందు శంకరాచార్యులు జయంతి ఉత్సవాలను అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆదిశంకరాచార్యులు విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ ముఖ్య అర్చకులు కొంక పాక విష్ణువర్ధన్ శర్మ మాట్లాడుతూ చిన్న వయసులోనే వేదాలు శాస్త్రాలు నేర్చుకొని హిందూ ధర్మాన్ని భారతదేశం అంతా పర్యటిస్తూ తత్వ ప్రచారం నిర్వహించారని అన్నారు . సందర్భంగా ప్రాతకాలమున స్వామివారికి గణపతి పూజ పుణ్యా వచనం ఇష్టకామేశ్వరి అమ్మవారికి అభిషేక కార్యక్రమం రాహు కేతువులు ప్రత్యేక అభిషేకము స్వామి వారికి పూల అలంకరణ అనంతరం అష్టోత్తర పూజ మహా నివేదన మహా హారతి తీర్థప్రసాద లు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వాణాధికారి నాగేల్ల శంబి రెడ్డి అర్చకులు సురేందర్, రాధాకృష్ణ, మరియు భక్తులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య సౌకర్యం.

**నేరేడుచర్ల పురపాలక చైర్మన్ కొణతం వెంకటరెడ్డి.**




నేరేడుచర్ల, ఏప్రిల్ 21 (నిజం చెపుతాం న్యూస్):పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు నేతృత్వంలో ఉపాధ్యాయ బృందం మంగళవారం నేరేడుచర్ల పట్టణ పరిధి 2,6, 9 మున్సిపల్ వార్డులలో బడిబాట ర్యాలీ,కరపత్రాలు అందిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు ముఖ్యఅతిథిగా నేరేడుచర్ల పురపాలిక చైర్మన్ కొణతం వెంకట రెడ్డి, మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విద్యను అభ్యసించాలని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం నుంచి అన్ని రకాల పాఠ్యపుస్తకాలు, ప్రభుత్వ ఉపాధ్యాయులతో మంచి విద్య యూనిఫామ్, మార్నింగ్ టిఫిన్, మధ్యాహ్నం భోజనం క్రీడా పోటీలు టాలెంట్ టెస్టు విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు

ఈ కార్యక్రమంలోమున్సిపల్ వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లు యారవలక్ష్మి,ఇంజమూరి శ్రీకాంత్ తల్లిదండ్రుల నుద్దేశించి మాట్లాడారు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విలువలతో కూడినవిద్య అందుతుందని, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకోసం ప్రోత్సాకశీగా ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ రకాల సదుపాయాలను సద్వినియోగపరుచుకొని తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించవలసిందిగా తల్లిదండ్రులను కోరారు కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయ బృందం సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

# పసునూరు మోడల్ స్కూల్లో హెచ్పీవీ టీకా కార్యక్రమం విజయవంతం

**- సర్వైకల్ క్యాన్సర్ నివారణపై అవగాహన**

**...విద్యార్థినులకు టీకాల పంపిణీ**




నాగారం, ఏప్రిల్ 21. నిజం చెబుతాం నాగారం మండలం పసునూరు మోడల్ స్కూల్లో మంగళవారం హ్యూమన్ పాపిలోమా వైరస్ (హ్పూం) వ్యాక్సినేషన్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆరోగ్య శాఖ అధికారులు, పాఠశాల నిర్వహణ సంయుక్తంగా చేపట్టారు.ఈ సందర్భంగా పల్లె దవాఖాన డాక్టర్ నజీమా మాట్లాడుతూ విద్యార్థినులకు హ్పూం వైరస్ వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా సర్వైకల్ క్యాన్సర్ నివారణలో ఈ టీకా ప్రాధాన్యతను వివరించారు. అర్హత కలిగిన విద్యార్థినులకు వైద్య బృందం ఆధ్వర్యంలో టీకాలు అందజేశారు.పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ బల్గూరి చంద్రబాబు మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు వ్యాక్సిన్ వేయించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ విమలమ్మ, ఏఎన్ఎం లక్ష్మీబాయి, ఆశా వర్కర్లు సుజాత, సుశీల, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పల్లె ప్రకృతి వనంలో ప్రైవేట్ సెల్ టవర్ నిర్మాణం వివాదాస్పదం

**- జనావాసాల మధ్య టవర్ వద్దని గ్రామస్థుల డిమాండ్... సర్పంచ్ వివరణ భిన్నం**






నాగారం, ఏప్రిల్ 21.నిజం చెపుతానునాగారం మండలం ఈటూరు గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 7లో ఉన్న పల్లె ప్రకృతి వనంలో ప్రైవేట్ కంపెనీకి చెందిన సెల్ టవర్ నిర్మాణం వివాదాస్పదంగా మారింది. జనావాసాల మధ్యలో సెల్ టవర్ ఏర్పాటు చేయకూడదని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.బీఆర్ఎస్ నాయకుడు వంగూరి మహేష్ మాట్లాడుతూ, ప్రభుత్వ భూమిలో నిబంధనలకు విరుద్ధంగా సెల్ టవర్ నిర్మాణ పనులు చేపట్టారని ఆరోపించారు.జనావాసాలకు దూరంగా ఉండాల్సిన టవర్ను సర్పంచ్ స్వలాభం కోసమే అనుమతులు ఇచ్చారని విమర్శించారు. పాఠశాలకు సుమారు వంద మీటర్ల దూరంలో టవర్ ఏర్పాటు చేయడం వల్ల చిన్నపిల్లలపై రేడియేషన్ ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.అదేవిధంగా పల్లె ప్రకృతి వనంలో చెట్లను తొలగించి ప్రభుత్వ భూమిలో ప్రైవేట్ టవర్ నిర్మించడం సమంజసం కాదని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు. ఈ విషయంపైఉన్నతాధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులు స్పందించకపోతే జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయడంతో పాటు ధర్నాలు, రాస్తారోకోలు చేపడతామని హెచ్చరించారు.

**- సర్పంచ్ వివరణ:**

ఈ ఆరోపణలపై గ్రామ సర్పంచ్ వంగూరి దామోదర్ స్పందిస్తూ, ప్రజా సౌకర్యార్థం గ్రామ పంచాయతీలో తీర్మానం చేసిన తరువాతే టవర్ నిర్మాణానికి అనుమతి ఇచ్చామని తెలిపారు. సెల్ టవర్ రేడియేషన్ ఫ్రీగా ఉంటుందని పేర్కొన్నారు. తనపై రాజకీయ ప్రయోజనాల కోసం ఉద్దేశపూర్వకంగా ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.

# సూర్యాపేట జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యుడు షేక్ సైదాను సన్మానించిన జర్నలిస్ట్ పెందుర్తి సతీష్

సూర్యాపేట జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యునిగా ఎన్నికైన తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు జర్నలిస్ట్ షేక్ సైదా ను మంగళవారం హుజూర్ నగర్ పట్టణంలో ని టీజేఏ సూర్యాపేట జిల్లా కమిటీ కార్యాలయంలో జర్నలిస్ట్ పెందుర్తి సతీష్,కుటుంబ సభ్యులతో కలిసిపూల మాలలు వేసి ,శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పెందుర్తి సతీష్ మాట్లాడుతూజిల్లాలో తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ యూనియన్ (టీజేఏ)తెచ్చి కొద్దీ కాలంలోనే సూర్యాపేట జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో మరియు అన్ని మండలాలలో విస్తరించి సుమారు సగం మండలాలలో నాలుగు నియోజకవర్గాలకు టీజేఏ అధ్యక్షులను ప్రకటించడం జరిగిందన్నారు. సూర్యాపేట జిల్లాలో టీజేఏ యూనియన్ కి చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర కమిటీ సూర్యాపేటజిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యునిగా అవకాశం ఇవ్వడం గర్వకారణమన్నారు. టీజేఏ యూనియన్ సభ్యుడిగా తాను కూడా ఉ ండటం గర్వంగా భావిస్తున్నానని సూర్యాపేట జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ గా ఎన్నికైన షేక్ సైదా కు శుభాకాంక్షలు తెలియజేశారు.




# దళిత రత్న అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం

**ఎమ్మెల్యే డా. మురళి నాయక్**

మహబూబాబాద్, ఏప్రిల్ 21,జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్ )మహబూబాబాద్ మండలం అయోధ్య గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు హెచ్ వెంకటేశ్ మరియు జింక రవీందర్ దళిత రత్న అవార్డు అందుకోవడంతో, వారిని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇద్దరికీ శాలువాలు కప్పి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల ఫలితంగా దళిత బహుజనులకు సమాన అవకాశాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.తెలంగాణ మాదిగ హక్కుల దండోరా (టీఎంహెచ్డీ) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సేవలందిస్తున్న హెచ్ వెంకటేశ్ సామాజిక సేవల ద్వారా ప్రజలకు చేరువై ఉన్నారని ప్రశంసించారు. అలాగే జింక రవీందర్ సేవలను కొనియాడుతూ ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ సన్మాన కార్యక్రమంలో అయోధ్య గ్రామ సర్పంచ్, ముడుపుగల్లు గ్రామ సర్పంచ్, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక నాయకులు పాల్గొని అవార్డు గ్రహీతలను ఘనంగా సత్కరించారు.



# పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం...





**- పేదల సొంత ఇంటి కల నెరవేర్చడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.**

**- ఇందిరమ్మ ప్రభుత్వంలో ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల సాకారం అవుతుంది.**

**- నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగరాజు**

పర్వతగిరి నిజం న్యూస్

మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన కమ్మరికుంట తండాలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నునావత్ నీలా -- రమేష్ దంపతుల నూతన గృహ ప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ఇంటిని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు లబ్ధిదారుల కుటుంబ సభ్యులను బట్టలు పెట్టి, శాలువాతో సన్మానించి, వారి ఆనందంలో భాగస్వామ్యమయ్యారు. కుటుంబ సభ్యులతో కలిసి ముచ్చటిస్తూ వారి సంతోషాన్ని పంచుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, “పేదల కళ్లలో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ అసలైన లక్ష్యం. సొంతింటి కల ప్రతి పేద కుటుంబానికి చేరవేయడమే మా ప్రభుత్వ సంకల్పం” అని పేర్కొన్నారు...

ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని, గ్రామాల్లో ఇల్లు లేని పేద కుటుంబం మిగలకుండా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అన్నారు...

“పేదల జీవితాల్లో వెలుగులు నింపుతూ, గౌరవప్రదమైన జీవనానికి పునాది వేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం” అని ఎమ్మెల్యే నాగరాజు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామ పార్టీ నాయకులు కార్యకర్త లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్లో రోడ్డుప్రమాదం -- పీజీ మెడికో ప్రణయ్కు గాయాలు





**సమయానికి స్పందించి ప్రాణాలు కాపాడిన 108 ఈఎంటి నాగరాజు, పైలట్ సాంబయ్య**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఏప్రిల్ 21(నిజం న్యూస్ )వరంగల్ నగరంలోని కేఎంసీ మెడికల్ కళాశాల ప్రధాన రహదారిపై మంగళవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ద్విచక్రవాహనం అదుపుతప్పి ఎదురుగా వస్తున్న గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ వాహనాన్ని ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో పీజీ మెడికో ప్రణయ్ తీవ్రంగా గాయపడ్డాడు. ఘటనను గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే ఈఎంటి నాగరాజు, పైలెట్ సాంబయ్యలు సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వ్యక్తికి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం అతన్ని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన అన్నారం షరీఫ్ గ్రామ సర్పంచ్ గాడి పెళ్లి మహేందర్



పర్వతగిరి నిజం న్యూస్ మండలంలోని అన్నారం షరీఫ్ గ్రామానికి చెందిన దూర్శెట్టి వంశీకృష్ణ అనారోగ్యంతో మృతి చెందగా వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన సర్పంచ్ గాడి పెళ్లి మహేందర్ ఉప సర్పంచ్ గొడుగు ఏకాంత సారయ్య శోక సంద్రం లో అన్నారం షరీఫ్ గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలోవార్డు మెంబర్లు రాపోలు రవీందర్ ముంజంపల్లి నాగరాజు భాషబోయిన రామకృష్ణ వస్తాం సుధాకర్, రాపోలు యాకయ్య , రామ సాని ,మధు, రామ సాని కృష్ణ వీరగాని సాంబయ్య, గుండె బోయిన మహేందర్, గుండ సాయిలు సిపిఎం పార్టీ నాయకులు ముంజంపల్లి యాక నారాయణ, పోడేటి దయాకర్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# హిందూ సమ్మేళన బస్తీ కార్యక్రమ కరపత్రాల పంపిణీ

జడ్చర్ల ఏప్రిల్ 21, (నిజం చెపుతాం) మంగళవారం హిందూ సమ్మేళన బస్తీ కార్యక్రమ కరపత్రాల పంపిణీ వెంకటేశ్వర కాలనీ సరస్వతీ నగర్ సాయి నగర్ కాలనీలలో పంపిణీ కార్యక్రమం చేశారు ఈనెల 24 వ తారీకు స్థానిక ప్రేమ్ రంగా గార్డెన్స్ లో జరుగుతున్న ఈ కార్యక్రమానికి హిందూ బంధువులందరూ రాగలరని కాలనీలో ఉన్న ప్రతి ఒక్క ఇంటికి వెళ్లి కరపత్రాల పంపిణీ చేపట్టారు ఈ కార్యక్రమంలో వినయ్ కుమార్, కృష్ణమూర్తి, శ్రీశాంత్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు



# జగద్గురు ఆదిశంకరాచార్యుల జయంతి వేడుకలు

జడ్చర్ల ఏప్రిల్ 21, (నిజం చెపుతాం)అద్వైత సిద్ధాంత కర్త, జగద్గురు ఆదిశంకర భగవత్పాదుల జయంతి వేడుకలను పట్టణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. బ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పురోహితులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శంకరాచార్యుల చిత్రపటానికి పూలమాలలు వేసి భక్తిశ్రద్ధలతో జయంతి వేడుకలు నిర్వహించారు. లోకకల్యాణం కోసం ఆయన చేసిన కృషిని, సనాతన ధర్మ పరిరక్షణలో ఆయన చూపిన బాటను ఈ సందర్భంగా సంఘ సభ్యులుస్మరించుకున్నారు.వేద మంత్రోచ్ఛారణలు కార్యక్రమం ప్రారంభంలో అర్చకులు వేద మంత్రాలతో శంకర భగవత్పాదులను అర్చించారు. ప్రపంచానికి అద్వైత సిద్ధాంతాన్ని పరిచయం చేసిన గొప్ప దార్శనికుడు ఆదిశంకరులని, వారి జయంతిని జరుపుకోవడం తమ అదృష్టమని పురోహిత సంఘం ప్రతినిధులు తెలిపారు.ధర్మ ప్రచారంతో పాటు సమాజంలో ఐక్యతను పెంపొందించడానికి ఆదిశంకరులు చేసిన యాత్రలు నేటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జడ్చర్ల బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు మరియు పురోహితులు పాల్గొని శంకర జయంతి ఉత్సవాలను విజయవంతం చేశారు.



# బి.ఆర్.ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు..

రాజాపూర్ ఏప్రిల్ 21, (నిజం చెపుతాం)రాజాపూర్ మండలంలోని కుత్నేపల్లి గ్రామ పంచాయతీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప సర్పంచ్ మణెమ్మ బంద్యా నాయక్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రూప్ సింగ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ యూత్ అధ్యక్షులు తిరుమలేష్, ఇందిరమ్మ కమిటి సభ్యులు శ్రీను నాయక్, వెంకటేష్, దూల్య నాయక్ లందరికి బి.అర్.ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి గులాబీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీ లోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సేవ్యానాయక్, మాజీ వార్డు



మెంబెర్స్ రాంసింగ్, శేఖర్, ప్రవీణ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈత సరదా విషాదంగా మారకూడదు

**-- మైనర్‌లకు వాహనాలు ఇవ్వవద్దు"**

**జిల్లా ఎస్పీ డి.జానకి,**



మహబూబ్ నగర్ ఏప్రిల్ 21, (నిజం చెపుతాం)పాఠశాలలు, కళాశాలలకు వేసవి సెలవులు రావడంతో పిల్లలు, యువకులు చెరువులు, కాలువలు, కుంటల వద్దకు ఈతకు వెళ్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, ఈ సందర్భంలో ప్రమాదాలు జరిగి నీటిలో మునిగి ప్రాణ నష్టం జరుగుతున్న సంఘటనలునమోదవుతున్నాయని జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి, ఐపిఎస్ తెలిపారు.ఈ సందర్భంగా ప్రజలు, ముఖ్యంగా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈత రానివారు బావులు, చెరువుల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదని, ఈత నేర్చుకునే వారు తప్పనిసరిగా తల్లిదండ్రుల సమక్షంలోనే నేర్చుకోవాలని తెలిపారు. పిల్లలు చెరువులు, కాలువలు, కుంటల వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు వారి కదలికలను గమనిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణ నష్టానికి దారితీయవచ్చని హెచ్చరించారు.

మైనర్‌లకు వాహనాలు ఇవ్వవద్దుజిల్లా వ్యాప్తంగా మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎస్పీ గారు తెలిపారు. తల్లిదండ్రులు తమ మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు. మైనర్‌లు అనుభవం లేకుండా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి, వారికి మరియు ఇతరులకు ప్రాణాపాయం కలుగుతున్నదని తెలిపారు.

ఒకవేళ మైనర్‌కు వాహనం ఇచ్చి ప్రమాదం జరిగితే లేదా మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే వాహన యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.ప్రజలు ఈ విషయాన్ని గమనించి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ కోరారు.

# శ్రీ రాముడిపై ప్రకాష్ రాజ్ అనుచిత వ్యాఖ్యలపై ఖండన.

బయ్యారం:ఏప్రిల్.21.(నిజం చెపుతాం )నటుడు ప్రకాష్ రాజ్ రామాయణాన్ని వక్రీకరిస్తూ చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి.శ్రీ రాముడు ఉత్తర భారతీయుడని,రావణుడు దక్షిణ గిరిజన తెగకు చెందినవాడని, పండ్ల దొంగతనం వల్లే యుద్ధం జరిగిందన్నట్లు ఆయన చేసిన వ్యాఖ్యలపై బయ్యారం కోదండరామలయ కమిటీ వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.దీనిపై ఆలయ అర్చకులు సుదర్శన చార్యులు స్పందిస్తూ రాముడిపై విషం చిమ్మేవారు కాలగర్భంలో కలిసిపోతారని,అజ్ఞానంతో మాట్లాడటం మానుకోవాలని హితవు పలికారు.ఈ క్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆయనపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.కోట్ల మంది ఆరాధ్య దైవమైన రాముడిని కించపరచడంపై భక్తులను ఆగ్రహనికి గురి చేసిందన్నారు.ఈ సందర్బంగా పెద్దినేని వెంకటేశ్వరావు మాట్లాడుతూ శ్రీరాముడు కేవలం హిందువుల దైవం మాత్రమే కాదు,ఆయన ధర్మానికి ప్రతిరూపం.రాముడిని తక్కువ చేయాలని చూడటం ధైర్యం కాదు అది అహంకారం,పతనం నుండి పుట్టిన అజ్ఞానం.రామ



నామాన్ని ఎగతాళి చేసేవారు తమను తాము గాయపరుచుకుంటారు తప్ప,ధర్మాన్ని ఏమీ చేయలేరు.చరిత్రలో అధర్మం వైపు నిలిచిన వారు ఎలా కాలగర్భంలో కలిసిపోయారో రాముడిపై విషం చిమ్మే వారి గమ్యం కూడా అలాగే ఉంటుంది అంటూ పెద్దినేని తీవ్రంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దూదిపాళ్ళ రాజేష్, పాండవుల లింగయ్య, తగిర వెంకటరెడ్డి,బయ్యా మహేష్,మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కోటగడ్డ అంగన్వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం.

బయ్యారం:ఏప్రిల్.21.(నిజం చెపుతాం )బయ్యారం మండలం కోటగడ్డ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం 1లో మంగళవారం సాముహిక అక్షరాభ్యాసం కార్యక్రమం సర్పంచ్ కాయం వరలక్ష్మి చెతులమీదుగా ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పుస్తకాలు,పలకలు, పెన్నులు, పెన్సిల్ లు ఉంచి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో సందడి వాతావరణం నెలకొంది.పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం చేయడం వల్ల తల్లిదండ్రులు భారీగా వచ్చారు.ఉప సర్పంచ్ శ్రీనివాస్,అంగన్వాడీ సూపర్వైజర్ జ్యోతి,అంగన్వాడీ



టీచర్లు,గర్భిణీ స్త్రీలు,బాలింతలు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేటలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

బయ్యారం:ఏప్రిల్.21.(నిజం చెపుతాం )సీఎం నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా టీడీపీ బయ్యారం మండల కమిటీ ఆధ్వర్యంలో కొత్తపేటలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నాయకులు తినిపించుకొని చంద్రబాబు కీ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షులు వడ్లమూడి కోటేశ్వరరావు మాట్లాడుతు ప్రజల మనసుల్లో నిలిచిపోయే నాయకత్వం,అపారమైన దూరదృష్టి సీఎం చంద్రబాబు ప్రత్యేకత అని ప్రశంసించారు.తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను సొంత కుటుంబ సభ్యులుగా భావించే నాయకుడు ఆయన అని అభివర్ణించారు. కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చినా పెద్దన్నలా అండగా నిలిచే వ్యక్తిత్వం సీఎం చంద్రబాబు సొంతమన్నారు. సాంకేతికత, పారదర్శకతతో అభివృద్ధికి మార్గదర్శకుడిగా ఆయన నిలుస్తున్నారని మండల కార్యదర్శి శ్రీహరి అన్నారు.సీఎం చంద్రబాబు



ఆయురారోగ్యాలతోపాటు దీర్ఘాయుష్షుతో జీవించాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నామని ఉపసర్పంచ్ రావి విరభద్రరావు అన్నారు.ఈ వేడుకల సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రావు,సుధాకర్,పవన్,ప్రవీణ్,సూర్యం, రాజు,వీరేంకులు,రాంబాబు, పిచ్చేశ్వరావు,లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 25 న,జాబ్ మేళా నిర్వహణ..

**జిల్లా ఉపాధి అధికారి**

**వై.తిరుపతి రావు**

రామగుండం ఏప్రిల్ 21,( నిజం న్యూస్)జల్లాలోని నిరుద్యోగ యువకులకు మెడ్ ప్లస్ కంపెనీలో ఉద్యోగాలు కల్పించుటకు ఏప్రిల్ 25 న,శనివారం రోజున రూమ్ నెంబర్ 233 నూతన కలెక్టర్ భవన సముదాయంలో గల జిల్లా ఉపాధి కార్యాలయంలో.. జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మెడ్ ప్లస్ కంపెనీలో 40 ఫార్మాసిస్టు,50 ఆడిట్ అసిస్టెంట్,201 సెక్యూరిటీ గార్డు పోస్ట్ లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఏప్రిల్ 25 న,ఉదయం11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో..రూమ్ నెంబర్.233 నూతన కలెక్టర్ భవన సముదాయంలో, పెద్దకాల్వల పెద్దపల్లి మొదటి అంతస్థులో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని,మరిన్ని వివరాలకు 8985336947, 8121262441ఫోన్ నెంబర్ లో నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు ఆ ప్రకటనలో తెలిపారు.

# విప్లవ పోరాటమే సమ సమాజ స్థాపనకు మార్గం

మహబూబాబాద్ తొర్రూరు ఏప్రిల్ 21(నిజం చెపుతాం)సమ సమాజ స్థాపనకు విప్లవ పోరాట బాటలో ముందుకు సాగడమే సరైన పరిష్కారమని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు పిలుపునిచ్చారు.సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో మంగళవారం డివిజన్ కేంద్రంలోని అన్నారం రోడ్డులో రష్యా విప్లవ సారథి లెనిన్ జయంతి కార్యక్రమం, సీపీఐ(ఎంఎల్) పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.న్యూ డెమోక్రసీ జెండాను ఆవిష్కరించి, అనంతరం పార్టీ పోరాటాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ. మార్క్సిస్టు మహోపాధ్యాయుడు కామ్రేడ్ లెనిన్ జన్మదినం రోజు ఏప్రిల్ 22న సిపిఐ (ఎం-ఎల్) ఏర్పడి భారత విప్లవోద్యమానికి వెలుగురేఖై పల్లవించిందన్నారు. పార్లమెంటరీ పంథాకి ప్రత్యామ్నాయంగా విప్లవపంధాను ఎత్తిపట్టిందని గుర్తు చేశారు. రివిజనిజం నడ్డివిరగొట్టి భారతదేశ విముక్తికోసం ప్రజాయుద్ధ పంధాను భారత రాజకీయాల్లో ప్రధాన ఎజండాగా మార్చిందన్నారు. విద్యార్థులు, యువకులూ త్యాగాలే పెట్టుబడిగా విప్లవ ఆచరణను జోడించి రాజకీయ, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో నూతన ఒరవడిని సృష్టించారన్నారు. పాలకుల పుణ్యమా అని పేదలకు విద్య, వైద్యం దూరమవుతున్నాయని, గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



కేంద్రంలో మతతత్వ పాలకులు అధికారంలోకి వచ్చిన తరువాత మహిళల పరిస్థితి దిగజారుతుందన్నారు. అత్యాచారాలు, దాడులు, అవమానాలు పెచ్చుమీరిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం దేశం శరవేగంగా తిరోగమిస్తుందని, భూ స్వామ్య, సామ్రాజ్యవాద, పెట్టుబడీదారి సంస్కృతులు ప్రజల జీవితాలను దుర్భరం చేస్తున్నాయని చెప్పారు. వాటికి వ్యతిరేకంగా ప్రత్యామ్నాయ ప్రజా ఉద్యమాలను సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ నిర్మిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జాటోతు హేమ, గుగులోతు శ్రీను, గుగులోతు సోమ్లా, భూక్య రవి, భూక్య దేవోజి, రాము, బొజ్జ వెంకన్న, ధన్ సింగ్, గుగులోతు యాకు, మల్లయ్య, సురేష్, యాకాంబ్రం తదితరులు పాల్గొన్నారు.=

# మండల కేంద్రమైన గార్లలో షాదీ ఖానా నిర్మాణానికి కబ్రస్తాన్‌కు ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి.

గార్ల, ఏప్రిల్ 21, నిజం న్యూస్ :-గార్ల మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య కు గార్ల జామా మజీద్ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.

షాదీ ఖానా నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ స్థలం మా వద్ద అందుబాటులో ఉందని, క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో పరిశీలించి, ముస్లిం మైనారిటీల సౌకర్యార్థం కమ్యూనిటీ హాల్ కమ్ షాదీ ఖానా నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయగలరని, కమిటీ తరఫున విజ్ఞప్తి చేశారు. స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పందిస్తూ, రెండు సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తానని ముస్లిం మైనార్టీ సభ్యులకు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జామా మజీద్ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ బుడన్,



మహమ్మద్ రహీం ఖాన్, ఉపాధ్యక్షులు ఎండి. షబీర్ ఖాన్, శంషాద్ బేగం, ఇమ్రాన్ ఖాన్, డాక్టర్ జిలాని, దుబాయ్ జానీ, పాన్ షాప్ జానీ, షేక్ అఫ్జల్ బేగ్, సలీమ్ టీ స్టాల్ ఎండి. జాన్ ఖాన్, ముషారబ్, తదితరులు పాల్గొన్నారు.

## రైతును రాజు చేయడమే కాంగ్రెస్

# ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం..

**రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం అమ్ముకోవాలి: ఎమ్మెల్యే నాగరాజు**

పర్వతగిరి నిజం న్యూస్ మండల పరిధిలోని రావూర్, అన్నారం షరీఫ్ ,గ్రామాల్లో ఐకేపీ మహిళల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను నేడు గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు....ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, రైతులు తప్పనిసరిగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధరను పొందాలని సూచించారు. రైతును రాజుగా నిలబెట్టడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు రైతు సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తున్నారని తెలిపారు. వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో శ్రీ రాహుల్ గాంధీ గారు తెలంగాణ రైతులకు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ప్రతి క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తున్నదని వెల్లడించారు. రైతు సంక్షేమంలో కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రక నిర్ణయాలు తీసుకుందని, గతంలో లక్ష రూపాయల రుణమాఫీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, నేడు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేసి రైతు పక్షపాతాన్ని మరోసారి నిరూపించిందన్నారు.తెలంగాణ దేశానికే అన్నం పెట్టే ధాన్యాగారంగా రూపుదిద్దుకుంటోందని, రైతులు



పండించిన ప్రతి ధాన్య గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని హెచ్చరిస్తూ, తమ ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని పిలుపునిచ్చారు....కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అధికారులకు ఆదేశించిన ఎమ్మెల్యే, ప్రస్తుతం వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకుని కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి అవకతవకలు, మోసాలకు పాల్పడినా ఉపేక్షించేది లేదని కఠిన హెచ్చరిక జారీ చేశారు....ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఐకేపీ సభ్యులు, అధికారులు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఒంటరి వృద్ధురాలి మెడలో నుండి బంగారు పుస్తెల తాడు దోపిడీ ఇద్దరి నిందితుల అరెస్ట్

**బంగారు పుస్తెల తాడు స్వాదీనం.**

రామగుండం ఏప్రిల్ 21, (నిజం న్యూస్)కేసు వివరాలు..తేది: 20.04.2026 రోజున ఉదయం అందాల 9.30 గం.లకు హాజీపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వేంపల్లి గ్రామములో పిర్యాదురాలు ఒంటరిగా నడుచుకుంటూ, వెళ్ళుతుండగా ఇద్దరు నేరస్థులు హీరో ప్యాసన్ ప్రో మోటార్ సైకిల్ బి. నంబర్. టీఎస్ 02 ఈజీ-7214 గల దానిపై వచ్చి నేరస్తురాలికి అడ్డం వచ్చి గొంతు పట్టుకొని చంపుతానని బెదిరించి ఆమె మెడ లోని బంగారు పుస్తెల తాడు బలవంతంగా తీసుకొని పారి పోయినారని పిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు ప్రారంబించి దర్యాప్తు లో భాగంగా నిందుతుల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చేస్తుండగా, నమ్మదగిన సమాచారం మేరకు,నేరస్తులు ఎల్లంపల్లి ప్రాజెక్ట్ మీదుగా.. రామగుండం కు పారిపోతుండగా,ఇద్దరు నేరస్తులను రాత్రి అందాజా 7 గం.లకు ఎల్లంపల్లి ప్రాజెక్ట్ గేటు వద్ద పట్టుకొని వారిని విదారించగా వారు చేసిన నేరము ఒప్పుకోగా,వారి వద్దనుండి దొంగలించిన పుస్తెల తాడు జప్తు చేసుకొని వారిని పోలీస్ స్టేషన్ కి తరలించి అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్ట్ కి పంపడం జరిగింది అని ఏసీపీ ఆర్ ప్రకాష్ ఒక ప్రకటన లో తెలిపారు.

పిర్యాదురాలు/భాదితురాలు రాదండి పోసు,భర్త:అంకులు, వ:70సం.లు,కులం: చాకలి,ని.వేంపల్లి గ్రామం.

నేరస్థుల వివారాలు

1.విజేతల శ్రీనివాస్, తం:చేరాలు,వ:41 సం.లు,కులం:వాల్మికి బోయ,వృత్తి:వెల్డర్ ఇన్ ఎన్ టి పి సి,ని: హౌస్ నెంబర్.4-7-135, 2, ఎన్టిపిసి,

2.దాసారపు సతీష్, తం:చంద్రయ్య,వ: 39సం.లు,కులం: మాదిగ,వృత్తి:గ్యాస్ కట్టర్ ఇన్ ఎన్ టి పి సి,ని:హౌస్ నెంబర్.4-7-47,ఆటో నగర్,ఎన్ టి పి సి, రామగుండం,

స్వాధీనం చేసుకొన్నా సొత్తు వివారాలు:

1.బంగారు పుస్తెల తాడు, 27.200 గ్రాములు

2.హీరో ఫ్యాషన్ ప్రో టి 502 ఈజీ-7214,

3.మోటార్ సైకిల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (ఆర్ సి),

4.(2) మొబైల్ ఫోన్ లు-(ఎక్స్ ఐ మీ మరియు లావా కంపెనీ కి చెందినవి)

5.50 గ్రాముల ఒక కరాని కంపెనీకి చెందిన కారం పొడి ప్యాకెట్

6.(2) గ్లౌస్ లు .

ఈ కేసుని చేదించడంలో భాస్కర్ డీసీపీ మంచిర్యాల్, ప్రకాష్,ఏసీపీ మంచిర్యాల సూచనలతో, జి.రవీందర్,సీఐ మంచిర్యాల రూరల్ ఆధ్వర్యంలో..పనిచేసి నేరస్తులను10 గంటల్లోనే పట్టుకున్న ఏ ఎస్ ఐ ఎజాజ్,కానిస్టేబుల్లు సత్యనారాయణ, రాజేందర్,శ్రీనివాస్ మరియు నరేందర్ లను సిపీ రామంగుండం అంబర్ కిషోర్ ఝా అభినందించారు.



# రామగుండం నవ నిర్మాణంలో భాగంగా.. చెరువుల పునరుద్ధరణ చేపడుతున్నాం







### రామగుండం ఎమ్మెల్యే

రామగుండం ఏప్రిల్ 21, (నిజం న్యూస్)రామగుండం నవ నిర్మాణంలో భాగంగా.. చెరువుల పునరుద్దరణ చేపడుతున్నామని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు.అమృత్ 2.ా నిధులు రూ.2.53 కోట్లతో రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని ప్రశాంత్ నగర్ మల్లపు రాణి కుంట,రూ.1.81 కోట్లతో మల్కాపూర్ బామశీడ్ల కుంట చెరువుల పునరుజ్జీవన పనులను నగర మేయర్ మహంకాళి స్వామితో కలిసి, మంగళ వారం ఆయన ప్రారంభించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ, పునరుజ్జీవన పనుల్లో భాగంగా చెరువుల సుందరీకరణతో పాటు స్థానికులకు ఆహ్లాదాన్ని అందించడానికి ఈ రెండు చెరువుల వద్ద గార్డెన్,వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. మల్కాపూర్,ప్రశాంత్ నగర్ లలోని లోతట్టు ప్రాంతాలు గతంలో వరద ముంపుకు గురై స్థానికులు అనేక ఇక్కట్లు ఎదుర్కున్నారని గుర్తు చేసుకున్నారు.మరో సారి వరద ముప్పు ఏర్పడకుండా కాలువల నిర్మాణంతో పాటు, మేయర్ మహంకాళి స్వామి నేతృత్వంలో కాలువల్లో పూడిక తీత పనులు చురుగ్గా నిర్వహించడం జరుగుతున్నదని అన్నారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి పనులతో పాటు పేదలు,మహిళల సంక్షేమానికి ప్రాధాన్యత నిస్తుందని అన్నారు. రామగుండంలో ఒకప్పుడు పవర్ ప్లాంట్ లలో కూలీలు గా పని చేసిన మహిళలు స్వంతంగా సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకొని యజమానులు గా మారేలా తమ ప్రభుత్వం ప్రోత్సాహిస్తున్నదని అన్నారు.రామగుండం నగరాన్ని వ్యాపార, విద్యా,వైద్య కేంద్రంగా తీర్చిదిద్దడమే కాకుండా ఉపాధి కల్పనా కేంద్రంగా కూడా అభివృద్ది చేస్తున్నామని అన్నారు.రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ, చెరువుల పునరుజ్జీవన పనులతో పాటు,మూడవ డివిజన్ కార్పొరేటర్ వడ్లూరి రవి అభ్యర్థన మేరకు మరో కోటి రూపాయల పనులను ఎం ఎల్ ఎ మంజూరు చేశారని అన్నారు.మే నెల రెండవ వారంలో ఈ నిధులతో మూడవ డివిజన్ లో రోడ్లు,కాలువలు నిర్మాణం ప్రారంభిస్తామని అన్నారు.నగరాన్ని సుందరీకరించడానికి ఒక ప్రక్క ప్రయత్నం జరుగుతుంటే రోడ్లు , కాలువల్లో చెత్త వేయడం సరికాదని అన్నారు.ప్రజలు సహకరించి చెత్తను బయట వేయకుండా మునిసిపల్ వాహనానికి అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో..డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య,కార్పోరేటర్లు వడ్లూరి రవి,వెంగళ బాపు, చిదురాల నాగరాజు, కొలని కవిత,ధూళికట్ట సతీష్,పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం డి.ఇ.నర్సింహ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంలో బీజేపీ పోరాటం ఫలితం..ఎంఆర్ఓ నియామకం..!

### నిరసన దీక్షకు స్పందించిన కలెక్టర్ స్పందన ప్రశంసనీయం..!

### బిజెపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి





రామగుండం ఏప్రిల్ 21,( నిజం న్యూస్)రామగుండం నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి భారతీయ జనతా పార్టీ నాయకులు చేపట్టిన నిరంతర పోరాటం సార్థకమైంది.ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు 13.04.2026 సోమవారం నిర్వహించిన నిరసన దీక్షకు స్పందన లభించింది.

ఈ నిరసనకు స్పందించిన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమస్య యొక్క ప్రాముఖ్యతను గుర్తించి, 15.04.2026 తేదీన, తక్షణమే ఎంఆర్ఓ నియామకానికి ఆదేశాలు జారీ చేశారు.దీని ద్వారా స్థానిక ప్రజల పరిపాలనా ఇబ్బందులు తొలిగిపోనున్నాయి.

ఈ సందర్భంగా,బీజేపీ రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి ఎంఆర్ఓ కార్యాలయాన్ని సందర్శించి,ఎంఆర్ఓ కి శుభాకాంక్షలు తెలియజేశారు.శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు.

కందుల సంధ్యారాణి మాట్లాడుతూ....రామగుండం నియోజకవర్గంలో.. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో అధికార యంత్రాంగం చురుకుగా పనిచేయాలని కోరారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులకు ప్రజాప్రతినిధులు సహకరించాలని సూచించారు.

అలాగే రామగుండం ఎమ్మెల్యే కూడా అధికారులను అనవసర ఒత్తిళ్లకు గురి చేయకుండా, ప్రజా సమస్యల పరిష్కారంలో సమన్వయంతో పని చేయాలని సూచించారు.

భవిష్యత్తులో కూడా.. ప్రజల సమస్యల పరిష్కారం కోసం బీజేపీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని,పార్టీ నాయకులు స్పష్టం చేశారు.ప్రజల అభ్యున్నతి, పారదర్శక పరిపాలన, వేగవంతమైన సేవలు అందించడమే తమ లక్ష్యమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో.. సీనియర్ నాయకులు సులవ లక్ష్మీ నరసయ్య–పద్మ,తడగొండ నరసయ్య మరియు మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, బోడకుంటి సుభాష్,కొమ్ము గట్టయ్య,

ఊరగొండ అపర్ణ,వెల్తూరి సరిత– రాజయ్య,అంకరి భరత్,ఇరుగురాల శివకుమార్ –శారదా,బియ్యాల మహేందర్,మాడ ప్రభాకర్ రెడ్డి,జక్కన బాలు,జక్కుల పద్మ,బూడిద హర్ష,శిలారపు కళ్యాణ్,బండారి శాం పటేల్,శంకర్,శారద,తిరుమల తదితరులు పాల్గొన్నారు

# జాతీయ ఎర్త్ డే సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన పోస్టర్ ఆవిష్కరణ..




### కలెక్టరేట్ పరిపాలన అధికారి బండి ప్రకాష్

### భూమిని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత

### ప్లాస్టిక్ వినియోగం తగ్గించి పచ్చదనం పెంపొందించాలి..

### ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో పోస్టర్ ప్రదర్శనకు ఆదేశాలు

రామగుండం ఏప్రిల్ 21,( నిజం న్యూస్)జాతీయ ఎర్త్ డే సందర్భంగా,పెద్దపల్లి కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక పోస్టర్‌ను ఆవిష్కరించినట్లు జిల్లా కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి శ్రీ బండి ప్రకాష్ తెలిపారు.ఈ పోస్టర్‌ను నేషనల్ గ్రీన్ క్రాప్స్ (ఎన్ జి సి), పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సంయుక్తంగా రూపొందించారు.

ఈ సందర్భంగా.. కలెక్టరేట్ పరిపాలన అధికారి బండి ప్రకాష్ మాట్లాడుతూ, పర్యావరణ సంరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు.చెట్ల పెంపకం,నీటి సంరక్షణ,ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు వంటి అంశాల్లో ప్రతి ఒక్కరూ చైతన్యంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన,హరిత వాతావరణాన్ని అందించేందుకు సమాజంలోని అన్ని వర్గాలు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.

ఈ పోస్టర్‌ను జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు,గ్రామ పంచాయతీలు,పట్టణ స్థానిక సంస్థల వద్ద ప్రదర్శించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద,అకాడమిక్ మానిటరింగ్ అధికారి పి.ఎం.షేక్, ఎస్సీ వెల్ఫేర్ అధికారి రవీందర్,ఎస్టీ వెల్ఫేర్ అధికారి,జిల్లా పరీక్షల అధికారి హనుమంతు, జి.సి.డి.ఓ అధికారి కవిత,నేషనల్ గ్రీన్ క్రాప్స్ జిల్లా కోఆర్డినేటర్ గూళ్ల అంజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



### సీకే తండా గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన బొడ్రాయి గ్రామ దేవత ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్



పర్వతగిరి నిజం న్యూస్మండలం పరిధిలోని చెరువుకోమ్ము తండా (సీకే తండా) గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన బొడ్రాయి (గ్రామ దేవత) ప్రతిష్టాపన మహోత్సవం వేడుకలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ చెరువు కోమ్ము తండ గ్రామంలో ఎంతో భక్తి శ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా కొనసాగుతున్న బొడ్రాయి పండుగలో గ్రామస్తులతో కలిసి పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు, ఈ సందర్భంగా గ్రామ ప్రజల ఆరోగ్యం, ఐశ్వర్యం, శాంతి––సౌభాగ్యాలు కలగాలని కోరుతూ, గ్రామ అభివృద్ధి చెంది, యువతకు మంచి భవిష్యత్తు కలగాలని ఆయన ఆకాంక్షించారు.

# ఉచిత పాలిటెక్నిక్ కోర్సులకు అనాథ బాలికలు దరఖాస్తు చేసుకోవాలి.



మహబూబాబాద్ తొర్రూరు ఏప్రిల్ 21(నిజం చెపుతాం)రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖవారిఆధ్వర్యంలో దుర్గాబాయి దేశ్ ముఖ్ ప్రభుత్వ మహిళా సాంకేతిక శిక్షణ సంస్థ,హైదరాబాద్ నందు 2026 ,27 విద్యా సం.నికి గాను 3 సం.ల పాలిటెక్నిక్,డిప్లొమాకోర్సులకు అనాథ బాలికలుదరఖాస్తు చేసుకోవాలని చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రటరీ దొనికెన కుమారస్వామితెలిపారు.తొర్రూరు డివిజన్ కేంద్రంలో మంగళవారం నాడు దొనికెన విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ఆర్గనైజేషన్ల ఆధ్వర్యంలో ఉన్న మరియు వివిధ కారణాల వల్ల అనాథలైన బాలికలు మాత్రమే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.డిప్లొమా ఇన్ సివిల్ ఇంజనీరింగ్ డిప్లొమా ఇన్ ఎలక్ట్రిక్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ డిప్లొమా ఇన్ కంప్యూటర్ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ కోర్సు లైన ఈ ఆరు కోర్సుల్లో ప్రతి కోర్సులో 60 సీట్లకు గాను మొత్తం 360 సీట్లలో 70 శాతం సీట్లు వివిధ కారణాల చేత అనాథలైన బాలికలకుకేటాయించబడినవని కుమారస్వామి వివరించారు. అనాథ బాలికలు పాలిటెక్నిక్ అర్హత పరీక్ష, పాలీసెట్ రాయకున్నా పర్వాలేదని కనీసం పదవ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉంటే సరిపోతుందని ఆయన తెలిపారు.ఈ కోర్సుల్లో ప్రవేశానికి ముఖ్యంగా ఉంటే తల్లిదండ్రుల డెత్ సర్టిఫికెట్, సంబంధిత హాస్టల్ లేదా హోమ్ సూపరింటెండెంట్ డిక్లరేషన్, టీసీ, ఎస్సెస్సీ మెమో, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, తదితర జిరాక్స్ పత్రాలు జతపరచి పూర్తి చేసిన అప్లికేషన్ ఫారాలను ఆయా జిల్లాల్లోని బాల రక్షా భవన్, బాలల సంరక్షణ విభాగంలో సమర్పించవలెనని ఆయన సూచించారు.ఈ కోర్సుల్లో అప్లై చేసుకోవడానికి చివరి తేదీ 23 మే, 2026 నాటి సాయంత్రం 05 గంటల వరకు అవకాశం ఉందని, ఇందులో ఎంపికైన అనాథ బాలికలకు కోర్సు పూర్తి అయ్యే మూడు సంవత్సరాల వరకు పూర్తిగా ఉచిత విద్యతో పాటు ఉచిత వసతిని కూడా కల్పించనున్నందున అర్హత, అవకాశం ఉన్న సంబంధిత బాలికలు ఈ సువర్ణావకాశాన్ని వినియోగించుకోవాలని దొనికెనకోరారు.వివరములకుఅప్లికేషన్లకు ఆయా జిల్లాల్లోని స్త్రీ,శిశు సంక్షేమ,మహిళాభివృద్ధిశాఖాధికారినిసంప్రదించవలెనని దొనికెన తెలిపారు.

# అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం



### ఇ డి సాయికుమార్

హుజూర్నగర్ మండలం ఏప్రిల్ 21 నిజం చెపుతాం న్యూస్

హుజూర్నగర్ మండలం వేపల సింగారం గ్రామానికి చెందిన దళిత బిసి బిడ్డ వట్టే సాయికుమార్ యాదవ్ కు వేపల సింగారం అంబేద్కర్ యూత్ అధ్యక్షులు కలకుండ ప్రమోద్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో ఒక బిసి దళిత బిడ్డ అయిన వట్టే శ్రీనివాస్ శైలజ దంపతులు కుమారుడైన సాయికుమార్ ఉన్నత చదువు చదివి ఎస్ ఎస్ సి సిజిఎల్ ఆల్ ఇండియా 24వ ర్యాంకు సాధించి ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ ఈడి ఉద్యోగ సాధించినందుకు వారికి సన్మానం చేయడం జరిగినది శ్రీనివాస్ మొదటి నుండి వ్యవసాయం చేసుకుంటూ ఉన్నత చదువు చదివించి ఈరోజు ఈ స్థాయికి ఎదగడానికి కారణమైన సాయికుమార్ తల్లిదండ్రులను ఘనంగా సన్మానించినారు ఉద్యోగం సాధించాలంటే ఇంగ్లీష్ గణితంపై పట్టు సాధిస్తే సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగాలు ఈజీగా పొందవచ్చు తెలుగువారు ఇంగ్లీష్ వ్యాసర దృష్టి పెడితే సాధించలేనిది ఏమీ ఉండదు ప్రాథమిక విద్య నుండి గణితం పై దృష్టి పెట్టాలి. దృష్టి పెడితే సాధించలేనిది ఏమీ ఉండదు ఒకటి రెండు సార్లు ఫెయిల్ అయిన మూడోసారైనా కచ్చితంగా ఫలితం ఉంటుంది కాబట్టి కష్టపడి చదివి ఉన్నతమైన ఉద్యోగం సాధించాలని యువతకు సూచిస్తున్నాం నేను చదువుకునే కానుంచి నా తండ్రి నిరుపేద కుటుంబంలో పుట్టి నన్ను ఇంత స్థాయికి తీసుకొని రావడానికి ప్రోత్సహించి ఈరోజు ఈ డి స్థాయిలో నిలబడడానికి నా తల్లిదండ్రులే కారణం కావున ప్రతి ఒక్కరు తల్లిదండ్రులు ప్రభుత్వంతో మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని కోరుకుంటున్నాను ఈ కార్యక్రమంలో కలకొండ ప్రమోద్. వైస్ సర్పంచ్ పెద్ద వెంకటేశ్వర్లు చంద్రయ్య వినోద్ కుమార్ వెంకటేశ్వర్లు చిన్నప్ప తదితరులు పాల్గొన్నారు

# ఏపీలో ఉద్యోగుల స్థానికతపై కొత్త రూల్స్..

ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగుల స్థానిక కేడర్లు, నియామకాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కొత్త నిబంధనలను అమలులోకి తెచ్చింది. 1975 నాటి పాత విధానాన్ని రద్దు చేస్తూ, “ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ ఆర్డర్, 2025” పేరుతో జారీ అయిన కొత్త రాష్ట్రపతి ఉత్తర్వులను ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చింది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ నిన్న ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన 26 జిల్లాలకు అనుగుణంగా ఉద్యోగ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించేందుకు ఈ మార్పులు చేసినట్లు ప్రభుత్వం పేర్కొంది.ఈ కొత్త ఉత్తర్వుల ప్రకారం, ప్రభుత్వ ఉద్యోగాల డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌లో 95 శాతం పోస్టులను స్థానిక అభ్యర్థులకే రిజర్వ్ చేయనున్నారు. జిల్లా, జోనల్, మల్టీ–జోనల్ కేడర్ పోస్టులకు ఈ నిబంధన వర్తిస్తుంది. “స్థానిక అభ్యర్థి” నిర్వచనాన్ని కూడా ప్రభుత్వం స్పష్టం చేసింది. సంబంధిత అర్హత పరీక్షకు హాజరైన విద్యా సంవత్సరంతో ముగిసేలా, వరుసగా నాలుగు విద్యా సంవత్సరాలు స్థానిక ప్రాంతంలోని విద్యాసంస్థలో చదివిన వారిని లోకల్ అభ్యర్థిగా పరిగణిస్తారు.కొత్త విధానం ప్రకారం కేడర్లను మూడు స్థాయిలుగా వర్గీకరించారు. జూనియర్ అసిస్టెంట్, తత్సమాన స్థాయి పోస్టులను జిల్లా కేడర్‌గా, ఆపై సూపరింటెండెంట్, ఫస్ట్–లెవల్ గెజిటెడ్ స్థాయి పోస్టులను జోనల్ కేడర్‌గా, డిప్యూటీ కలెక్టర్ స్థాయి వరకు ఉన్న పోస్టులను మల్టీ–జోనల్ కేడర్‌గా నిర్ధారించారు. ఈ కొత్త నిబంధనలకు అనుగుణంగా అన్ని ప్రభుత్వ సివిల్ పోస్టులను స్థానిక కేడర్లుగా విభజించే ప్రక్రియను 27 నెలల్లోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ అయ్యాయి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 371డి కింద ఈ కొత్త ఉత్తర్వులను అమలు చేస్తున్నారు.

# ఆఫీస్ స్పేస్.. ప్చ్.. హైదరాబాద్ సహా దేశంలోని 7 ప్రధాన నగరాల్లో 1 శాతం క్షీణించిన లీజింగ్

ఆఫీస్ స్పేస్‌కు పడిపోతున్న డిమాండ్.. దేశంలో వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో నెలకొన్న ప్రతికూల పరిస్థితులకు అద్దం పడుతున్నది. అమెరికాకు చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ వెస్టియన్ సోమవారం భారతీయ ఆఫీస్ మార్కెట్‌పై ఓ నివేదికను విడుదల చేసింది. ఆఫీస్ స్పేస్‌కు పడిపోతున్న డిమాండ్.. దేశంలో వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో నెలకొన్న ప్రతికూల పరిస్థితులకు అద్దం పడుతున్నది. అమెరికాకు చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ వెస్టియన్ సోమవారం భారతీయ ఆఫీస్ మార్కెట్‌పై ఓ నివేదికను విడుదల చేసింది. ఈ ఏడాది జనవరి-మార్చి త్రైమాసికానికిగాను వచ్చిన ఈ రిపోర్టులో హైదరాబాద్ సహా దేశంలోని 7 ప్రధాన నగరాల్లో కార్యాలయ స్థలాల లీజింగ్ 1 శాతం క్షీణించినట్టు తేలింది. అలాగే పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో మార్కెట్‌లోకి కొత్తగా అందుబాటులోకి వచ్చే ఆఫీస్ స్పేస్ సైతం గతంతో పోల్చితే 36 శాతం తగ్గుముఖం పట్టినట్టు వెస్టియన్ పేర్కొన్నది




## 21.53 మి.చదరపు అడుగులు

హైదరాబాద్, ఢిల్లీ-ఎన్‌సీఆర్, ముంబై, చెన్నై, బెంగళూరు, పుణె, కోల్‌కతా నగరాల్లో ఈ జనవరి-మార్చిలో 21.53 మిలియన్ చదరపు అడుగుల్లో ఆఫీస్ స్పేస్ లీజింగ్ జరిగినట్టు వెస్టియన్ వెల్లడించింది. అంతకుముందు త్రైమాసికం (2025 అక్టోబర్-డిసెంబర్)తో చూస్తే ఇది 1 శాతం తక్కువ. అలాగే మార్కెట్‌లోకి ఈ మార్చితో ముగిసిన 3 నెలల కాలంలో కొత్తగా 9.70 మిలియన్ చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్ మాత్రమే అందుబాటులోకి వచ్చింది. మునుపటితో పోల్చితే 36 శాతం పతనమైంది. కాగా, ఏడాది ప్రాతిపదికన మాత్రం ఆఫీస్ స్పేస్ లీజింగ్ 20 శాతం, కొత్త సరఫరా 2 శాతం పెరిగినట్టు వెస్టియన్ పేర్కొన్నది. ఈ క్రమంలోనే 'భారతీయ ఆఫీస్ మార్కెట్ ఇప్పటికీ బాగానే ఉన్నది. అంతర్జాతీయంగా నెలకొన్న భౌగోళిక-రాజకీయ సవాళ్ల ప్రభావం లేదు' అని వెస్టియన్ సీఈవో శ్రీనివాస రావు అన్నారు.

## హైదరాబాద్‌లో..

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత దాదాపు పదేండ్లపాటు హైదరాబాద్‌లో ఆఫీస్ స్పేస్ హాట్‌కేకుల్లా అమ్ముడుపోయింది. అన్ని రంగాల వ్యాపార, పారిశ్రామిక వర్గాలు ఇక్కడ తమ కార్యాలయాలను ఏర్పాటు చేసుకొనేందుకు పోటీపడ్డారు. విస్తరణ దిశగా అడుగులు వేశారు. అయితే అప్పటితో పోల్చితే ఇప్పుడు ఆ స్థాయిలో జోరు కనిపించడం లేదు. నిజానికి నాడు మార్కెట్‌లో ప్రతికూల పరిస్థితులున్నా.. వాటిని అధిగమించి అన్ని నగరాల్లోని అవకాశాలను హైదరాబాద్ అందిపుచ్చుకున్నది. కానీ నేడు ఆ రకమైన ఆకర్షణ, వాతావరణం ఇక్కడ లేదన్న అభిప్రాయాలు ఇండస్ట్రీ, రియల్టీ వర్గాలతోపాటు సర్వత్రా వ్యక్తమవుతుండటం గమనార్హం. మొత్తానికి నిర్మాణ రంగంలో ఈ నిస్తేజం ఇలాగే కొనసాగితే.. అనుబంధ రంగాలూ కునారిల్లడం ఖాయమే అంటున్నారంతా

# తల వంచక శ్రమించు!



జీవితమంటే చదువులు, మార్కులు, ర్యాంకులేనా? విజయానికి ఇవే కొలమానాలా? గొప్పగొప్ప వాళ్లంతా పెద్దపెద్ద చదువులు చదివినవారేనా? పరీక్షల్లో ఫెయిలైతే జీవితం ముగిసిపోయినట్లేనా? ఆత్మహత్యలే శరణ్యమా? ...కానేకాదు. జీవితంలో చదువు, కెరీర్ ఒక భాగం మాత్రమే. చదువంటే విజ్ఞానం. మంచిచెడుల విచక్షణను తెలియజెప్పే జ్ఞాననేత్రం. అయితే, నేటి విద్యావిధానం మార్కులు, ర్యాంకుల చుట్టూనే తిరుగుతోంది. పిల్లల ప్రతిభను ఈ కొలమానంతో కొలవడం మానవీయతకు విరుద్ధం. 'పిల్లల ఆలోచనలను బంధించకండి, అవి వికసించాలి' అంటారు టాగూర్. కానీ మనం పిల్లల వికాసాన్ని అడ్డుకుంటున్నాం. మానసిక ఒత్తిడిని పెంచుతున్నాం. ఇటీవలి కాలంలో విద్యార్థుల ఆత్మహత్యలు సామాజిక సమస్యగా మారింది. చదివేది, పరీక్షలు రాసేదీ విద్యార్థులైతే, వాటి ఫలితాల కోసం ఎదురు చూసేది, వారి భవితపై అంచనాలు పెంచుకునేది వారి తల్లిదండ్రులు. వారి ర్యాంకులతో వ్యాపారం చేసేది ఆయా విద్యాసంస్థలు. ఈ ఒత్తిళ్ల మధ్య చదువులు, ర్యాంకుల వాతావరణానికి తోడు రకరకాల ఆర్థిక, సామాజిక, వివక్షల వంటి అనేక కారణాలు విద్యార్థుల్లో విపరీతమైన మానసిక సమస్యలను సృష్టిస్తున్నాయి. తల్లిదండ్రుల అంచనాలను, విద్యాసంస్థల ఒత్తిళ్లను తట్టుకోలేక కుంగుబాటుతో, నిస్సహాయతతో కొందరు బలవంతంగా ప్రాణాలు తీసుకుంటున్నారు.

తాజాగా వచ్చిన ఇంటర్ ఫలితాల అనంతరం పదిమంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. తెలంగాణలో ఒక్కరోజులోనే ఏడుగురు విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటే, ఎపి లో ముగ్గురు విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు. టెన్త్, ఇంటర్ ఫలితాలొచ్చిన ప్రతిసారీ చిన్నారుల ఆత్మహత్యల వార్తలు మనం చూస్తూనే వున్నాం. రోటి దెబ్బ, రోకటి దెబ్బ అన్నట్లుగా మారింది విద్యార్థుల పరిస్థితి. కార్పొరేట్ విద్యా ఫ్యాక్టరీలు ర్యాంకుల కోసం విద్యార్థులను యంత్రాల్లా మార్చుతున్నాయి. పిల్లలపై తల్లిదండ్రుల అంచనాలకు హద్దు లేకుండా పోతోంది. వారి అంచనాలను అందుకోలేక మరొకరితో పోల్చడాన్ని తట్టుకోలేక.. బలవంతంగా ప్రాణాలు తీసుకుంటున్నారు. ఇవి కేవలం పిల్లల వ్యక్తిగత వైఫల్యాల ఫలితం కాదు. సమాజం, విద్యావ్యవస్థలోని లోపాల ప్రతిబింబం. సుప్రీంకోర్టు సైతం 'ఇది వ్యవస్థాగత లోపానికి నిదర్శనం' అని వ్యాఖ్యానించిందంటే.. పరిస్థితి తీవ్రత ఎంతగా వుందో అర్థం చేసుకోవచ్చు. పరీక్షల ఒత్తిడిలో వున్న పిల్లలకు కుటుంబ సభ్యుల మద్దతు ఎంతో అవసరం. వారికి మానసిక స్థైర్యాన్నివ్వడం ముఖ్యం. 'గుండెల్లో మంట వుంది/ అది నిన్ను దహించేది కాదు/ నీ గమ్యాన్ని వెలిగించేది కావాలి' అంటారో కవి.

చిన్నా... మార్కులు, ర్యాంకుల కోసమే నువ్వు పుట్టలేదు. ఫెయిలైతే మళ్లీ చదువు... మళ్లీ చదువు. అసలు చదువే ఇష్టం లేకపోతే... నీకు అభిరుచి వున్న మరో రంగంలో నీ సత్తా చాటు. ఎవరో ఏదో అంటారనో, అనుకుంటారనో నిన్ను నీవు శిక్షించుకోకు. జీవితమంటేనే పోరాటం. పోరాడు... విజయం సాధించు. అంతేగాని ఓటమి నిన్ను పలకరించిందని నిరాశ చెందకు. "ఫెయిల్' అంటే- నేర్చుకోవడంలో మొదటి ప్రయత్నం' అంటారు అబ్దుల్ కలాం. తరగతి గదిలో వెనకబడిన వారు జీవితంలో అద్భుతాలు సాధించిన ఘటనలు అనేకం చరిత్రలో వున్నాయి. మందబుద్ధి గల విద్యార్థిగా ముద్రపడిన ఐన్‌స్టీన్ గొప్ప శాస్త్రవేత్తగా ఎదిగాడు. చదువులో రాణించలేకపోయిన కమల్‌హాసన్... నటనలో బహుముఖ ప్రజ్ఞాశాలిగా ప్రపంచ గుర్తింపు పొందాడు. సచిన్ టెండూల్కర్, ధోనీ వంటి ప్రముఖ క్రికెటర్లు హైస్కూల్ చదువులతోనే సరిపెట్టుకున్నారు. ప్రపంచ కుబేరుల్లో ఒకరైన ధీరూబారు అంబానీ 16 ఏళ్ల వయసులోనే క్లర్క్‌గా జీవితం ప్రారంభించాడు. వీరే కాదు, స్టీవ్‌జాబ్స్, బిల్‌గేట్స్, అబ్రహాం లింకన్, వాల్ట్ డిస్నీ వంటి ఏ ఒక్కరి జీవితమూ ఉన్నత చదువులతో ప్రారంభం కాలేదు. వీరంతా తమకు నచ్చిన, అభిరుచి కలిగిన రంగంలో స్వయంకృషితో ఎదిగినవారే. ఇంటర్ పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చాయనో, పదిలో ఫెయిల్ అయ్యామనో తనువు చాలించితే... భవిష్యత్‌లో దేశం ఒక గొప్పవ్యక్తిని కోల్పోయినట్టే. నీ శ్రమతో కొత్త చరిత్రను లిఖించు. ఓటమి నిన్ను పలకరిస్తే.. నవ్వుతూ సాగనంపు, గెలుపు నీ ముంగిట తలవంచే వరకూ విశ్రమించక శ్రమించు.

# కీలక రంగాల్లో నిస్తేజం.. నిరాశపర్చిన బొగ్గు, ముడి చమురు, ఎరువుల ఉత్పాదకత

గత నెల మార్చిలో ఇండెక్స్ ఆఫ్ 8 కోర్ ఇండస్ట్రీస్ (ఐసీఐ)లో ఉత్పాదకత భారీగా పడిపోయింది. సోమవారం వెల్లడైన కేంద్ర ప్రభుత్వ అధికారిక గణాంకాల ప్రకారం.. బొగ్గు, ముడి చమురు, ఎరువుల రంగాల పనితీరు పెద్ద ఎత్తునే మందగించింది.గత నెల మార్చిలో ఇండెక్స్ ఆఫ్ 8 కోర్ ఇండస్ట్రీస్ (ఐసీఐ)లో ఉత్పాదకత భారీగా పడిపోయింది. సోమవారం వెల్లడైన కేంద్ర ప్రభుత్వ అధికారిక గణాంకాల ప్రకారం.. బొగ్గు, ముడి చమురు, ఎరువుల రంగాల పనితీరు పెద్ద ఎత్తునే మందగించింది. దీంతో 8 కీలక రంగాల్లో ఓవరాల్‌గా ఉత్పత్తి రేటు 0.4 శాతానికి పరిమితమైంది. ఇది గడిచిన 19 నెలల్లోనే కనిష్ఠ స్థాయి కావడం గమనార్హం. 2024 ఆగస్టు తర్వాత ఇదే. ఉక్కు, సిమెంట్, రిఫైనరీ ఉత్పత్తుల తయారీ సైతం ఆకర్షణీయంగా లేదు.సహజ వాయువు ఉత్పత్తి పెరిగినా.. గడిచిన 5 నెలల్లో తొలిసారి పతనం తప్పలేదు. నిజానికి ఈ ఏడాది ఫిబ్రవరిలో ఈ 8 కీలక రంగాల వృద్ధిరేటు 2.8 శాతంగా ఉన్నది. ఇదిలావుంటే గత ఆర్థిక సంవత్సరం (2025-26) ఈ రంగాల్లో ప్రగతి 2.6 శాతంగా రికార్డైంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం (2024-25) 4.5 శాతంగా ఉండటం గమనార్హం.



## రంగాలవారీగా..

మార్చిలో బొగ్గు ఉత్పత్తి 4 శాతం, ముడి చమురు 5.7 శాతం, ఎరువులు 24.6 శాతం, విద్యుత్తు 0.5 శాతం చొప్పున పడిపోయింది. అలాగే రిఫైనరీ ఉత్పత్తుల తయారీలో వృద్ధి 0.1 శాతం, ఉక్కు 2.2 శాతం, సిమెంట్ 4 శాతానికి పరిమితమైంది. అత్యధికంగా సహజ వాయువు ఉత్పాదకత 6.4 శాతం పెరిగింది. కాగా, ఐసీఐ వాటా ఇండెక్స్ ఆఫ్ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ (ఐఐపీ)లో 40 శాతంగా ఉంటుంది. ఈ క్రమంలో రాబోయే ఐఐపీ గణాంకాల్లో పతనం తప్పదన్న అంచనాలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే మార్చికిగాను విడుదలయ్యే పారిశ్రామికోత్పత్తి సూచీ దాదాపు 1-2 శాతం మందగించవచ్చని ఇక్రా ప్రధాన ఆర్థికవేత్త అదితి నాయర్ అంటున్నారు. ఫిబ్రవరిలో 5.2 శాతం వృద్ధి ఉన్నట్టు గుర్తుచేశారు.

# రోజూ 2 లేదా 3 కప్పుల కాఫీ తాగితే
# డిప్రెషన్ తగ్గుతుంది.. సైంటిస్టుల అధ్యయనంలో వెల్లడి..

ప్రతిరోజూ కాఫీ తాగడం ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు కలిగిస్తుందని ఇప్పటికే పలు అధ్యయనాలు సూచించాయి. స్ట్రోక్, టైప్-2 డయాబెటిస్ వంటి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో కాఫీ సహాయపడుతుందని చెబుతున్నారు. అయితే ఎంత వరకు తాగితే మంచిది? అనే సందేహం చాలామందిలో ఉంటుంది. ఏదైనా పరిమితి దాటితే దుష్ప్రభావాలు తప్పవు.ప్రతిరోజూ కాఫీ తాగడం ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు కలిగిస్తుందని ఇప్పటికే పలు అధ్యయనాలు సూచించాయి. స్ట్రోక్, టైప్-2 డయాబెటిస్ వంటి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో కాఫీ సహాయపడుతుందని చెబుతున్నారు. అయితే ఎంత వరకు తాగితే మంచిది? అనే సందేహం చాలామందిలో ఉంటుంది. ఏదైనా పరిమితి దాటితే దుష్ప్రభావాలు తప్పవు. ఇటీవల జరిగిన ఒక భారీ స్థాయి అధ్యయనం ప్రకారం, రోజుకు 2-3 కప్పుల కాఫీ తాగడం ఆందోళన (ఆంక్జైటీ), డిప్రెషన్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుందని తేలింది. ఖీబఝఖఅ ఖఅఅజవతీంథ్ఎ కి చెందిన పరిశోధకులు 4.61 లక్షలకుపైగా ఆరోగ్యవంతుల డేటాను విశ్లేషించారు. వీరిని సగటున 13.4 సంవత్సరాల పాటు పరిశీలించారు. ఈ అధ్యయనం లో ప్రచురితమైంది. ఇందులో కాఫీ వినియోగం, మానసిక ఆరోగ్యానికి మధ్య జీ-ఆకార సంబంధం ఉందని తేలింది. అంటే మితమైన మోతాదులో కాఫీ తాగినవారికి అత్యధిక ప్రయోజనం కనిపించినట్లు స్పష్టమైంది.



## తగ్గిన ఆందోళన, డిప్రెషన్ ప్రమాదం..

రోజుకు 2-3 కప్పుల కాఫీ తాగినవారిలో ఆందోళన, డిప్రెషన్ ప్రమాదం తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. కాఫీ తాగని వారితో పోలిస్తే రోజుకు మూడు కప్పుల కంటే ఎక్కువ తాగిన వారిలో కూడా రిస్క్ తక్కువగా ఉంది. అయితే మూడు కప్పుల కంటే ఎక్కువ తాగడం వల్ల ఇతర అదనపు ప్రయోజనం ఏమీ కనిపించలేదు. అలాగే డీకాఫ్ కాఫీ (కెఫీన్ లేకుండా) తీసుకున్నవారిలో ఈ రక్షణాత్మక ప్రభావం కనిపించలేదు. దీంతో కెఫీన్ కీలక పాత్ర పోషిస్తుందని పరిశోధకులు భావిస్తున్నారు. పరిశోధకుల ప్రకారం కెఫీన్‌లో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ లక్షణాలు గట్ (జీర్ణ వ్యవస్థ) ఆరోగ్యంపై ప్రభావం, న్యూరోట్రాన్స్‌మిటర్లపై ప్రభావం వంటి అంశాలు మూడ్‌ను నియంత్రించడంలో సహాయపడతాయి. దీంతో ఒత్తిడి తగ్గుతుంది.

## భారంగా మారుతున్న మానసిక ఆరోగ్య సమస్యలు..

అయితే ఈ అధ్యయనం కారణ-ఫలిత సంబంధాన్ని (ఝబంవ ఖఅస వటటవమ్) పూర్తిగా నిరూపించలేదని కూడా వారు స్పష్టం చేశారు. మెదడు పనితీరును నేరుగా కొలవలేదు. గత దశాబ్దంలో మానసిక ఆరోగ్య సమస్యలు ప్రపంచవ్యాప్తంగా పెద్ద భారం అవుతున్నాయని పరిశోధకులు పేర్కొన్నారు. అందుకే జీవనశైలి, ఆహారపు అలవాట్లలో మార్పులు వంటి నివారణ చర్యలు అవసరమని వారు సూచిస్తున్నారు.

# అనసూయపై అసభ్యకర పోస్టులు.. నల్గొండకు చెందిన నిందితుడి అరెస్ట్!



ప్రముఖ నటి, యాంకర్ అనసూయ భరద్వాజ్ ఇచ్చిన ఫిర్యాదుతో సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు వేగంగా స్పందించి ఒక నిందితుడిని కటకటాల వెనక్కి నెట్టారు. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా తనపై అత్యంత అసభ్యకరమైన వ్యాఖ్యలు చేస్తూ, తన వ్యక్తిత్వాన్ని కించపరిచేలా పోస్టులు పెడుతున్నారంటూ అనసూయ పోలీసులను ఆశ్రయించారు. సాంకేతిక ఆధారాల సాయంతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు, నిందితుడు నల్గొండ జిల్లాకు చెందిన చంటి అని గుర్తించి అతడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసు నేపథ్యంలో సైబర్ క్రైమ్ పోలీసులు నెటిజన్లకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. సోషల్ మీడియాను ఇతరులను దూషించడానికి లేదా వేధించడానికి వాడితే ఐటీ యాక్ట్ కింద కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ముఖ్యంగా మహిళల గౌరవానికి భంగం కలిగించేలా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. వేధింపులను భరించకుండా అనసూయ ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయడం పట్ల సినీ వర్గాలు, నెటిజన్ల నుంచి ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.






# ప్రియుడి దర్శకత్వంలో సినిమా?

సినిమాల ఎంపికలో సెలెక్టివ్‌గా ఉంటుంది అగ్ర కథానాయిక శ్రద్ధాకపూర్. వైవిధ్యమైన కథాంశాలను ఎంచుకుంటూ పాత్రల పరంగా కొత్తదనానికి అధిక ప్రాధాన్యతనిస్తుంది. ప్రస్తుతం ఆమె మహారాష్ట్ర నృత్య కళాకారిణి విఠాబాయి బయోపిక్ 'ఈతా'లో నటిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ భామ హిందీలో మరో భారీ ప్రాజెక్ట్‌ను అంగీకరించింది.అమీర్‌ఖాన్ హీరోగా నటించే ఈ చిత్రాన్ని భారత్ పే మనీ రూపకర్త అశ్నీర్ గ్రోవర్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కించబోతున్నారు. విశేషమేమిటంటే.. శ్రద్ధాకపూర్ ప్రియుడిగా ప్రచారంలో ఉన్న ప్రముఖ దర్శకుడు, రచయిత రాహుల్ మోడీ ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారు.ఈ చిత్రానికి దర్శకత్వంతో పాటు నిర్మాణ బాధ్యతల్ని కూడా రాహుల్ మోడీ తీసుకున్నారు. శ్రద్ధాకపూర్ కథానాయికగా నటించిన 'తూ ఝూతీ మే మక్కర్' చిత్రానికి రాహుల్ మోడీ రచయితగా పనిచేశారు. ఆ సినిమా షూటింగ్ సమయంలో ఏర్పడిన పరిచయం క్రమంగా ప్రేమగా మారిందని తెలిసింది. గత రెండేళ్లుగా రాహుల్ మోడీతో శ్రద్ధాకపూర్ ప్రేమలో ఉందని బాలీవుడ్ టాక్. ప్రియుడి దర్శకత్వంలో సినిమా కావడంతో శ్రద్ధాకపూర్ ఈ సినిమాకు వెంటనే అంగీకరించిందని సమాచారం. త్వరలో ఈ చిత్రం సెట్స్‌మీదకు వెళ్లనుంది.

# ధురంధర్ చిత్రం ద్వారా బాగా ట్రెండింగ్ లోకి వచ్చిన డైలాగ్ ఇదే!



బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించిన "ధురంధర్ 2: ది రివెంజ్" చిత్రానికి మూడో భాగం వస్తుందా లేదా అనే ఉత్కంఠకు తెరదించుతూ, ఆ చిత్రంలో కీలక పాత్ర పోషించిన సీనియర్ నటుడు రాకేశ్ బేడీ కీలక వ్యాఖ్యలు చేశారు. "ధురంధర్ 3" వచ్చే అవకాశం లేదని ఆయన అభిప్రాయపడ్డారు."ధురంధర్" ఫ్రాంచైజీలో పాకిస్థానీ రాజకీయ నాయకుడు జమీల్ జమాలి పాత్రలో రాకేశ్ బేడీ నటనకు విశేషమైన గుర్తింపు లభించింది. ముఖ్యంగా, ఆయన చెప్పిన "బచ్చా హై తూ మేరా" డైలాగ్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయింది. దీనిపై ఆయన స్పందిస్తూ, "నన్ను కలిసిన ప్రతి ఒక్కరూ ఆ డైలాగ్ చెప్పమని అడుగుతున్నారు. ఎదుటి వ్యక్తి నా కన్నా పెద్దవాడైనా, జుట్టు లేకపోయినా నేను 'బచ్చా హై తూ మేరా' అని చెప్పాల్సి వస్తోంది," అని సరదాగా వ్యాఖ్యానించారు.ఇటీవల ఓ ఇంటర్వ్యూలో 'ధురంధర్ 3' గురించి రాకేశ్ బేడీ మాట్లాడుతూ, "మూడో భాగం వస్తుందని నేను అనుకోవడం లేదు. అయితే, ధురంధర్ అనేది ఒక పెద్ద ఫ్రాంచైజీ. భవిష్యత్తులో వేరే నటీనటులతో దీనిని కొనసాగించే అవకాశం ఉంది," అని స్పష్టం చేశారు.

# క్యాస్ట్‌లో రంగరాజన్‌గా నాగబాబు

వరుణ్ సందేశ్, గగన్, సత్యం రాజేశ్, రవి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'క్యాస్ట్'. ఏకే జంపన్న రచనాదర్శకత్వంలో గోల్డెన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై తోట లక్ష్మీ కోటేశ్వరరావు నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో కశికా కపూర్, దివి హీరోయిన్లుగా నటిస్తున్నారు. కీలక పాత్ర పోషిస్తున్న నాగబాబు పాత్రను రంగరాజన్‌గా పరిచయం చేస్తూ ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు మేకర్స్. నల్ల దుస్తుల్లో, మెడలో రుద్రాక్షమాల, నుదుటిపై తిలకం ధరించి ఉన్న ఆయన లుక్ పవర్‌ఫుల్‌గా వుంది. ఈ చిత్రానికి అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు.



# అగధలో మహాదేవిగా..

దేవి, శత్రువు, ఒక్కడు, వర్షం, మనసంతా నువ్వే, నువ్వొస్తానంటే నేనొద్దంటానా వంటి చిత్రాల నిర్మాత, డర్టీ హరి, మళ్లీ పెళ్లి చిత్రాల దర్శకుడు ఎంఎస్ రాజు మరో సినిమాతో వస్తున్నారు. ఆయన తాజా చిత్రం 'అగధ'. శ్రీ ఆది వరాహ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కాశీ విశాలాక్షి బలుసు నిర్మిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. ఇందులో కథానాయిక కామాక్షి భాస్కర్ల ప్రధా పాత్రను పోషిస్తోంది. ఈ విషయాన్ని చిత్ర నిర్మాతలు సోమవారం అధికారికంగా ప్రకటించారు.ఈ మేరకు ఈ సినిమాలోని ఆమె పాత్రను 'మహాదేవి'గా పరిచయం చేస్తూ లుక్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో కామాక్షి ఆధ్యాత్మిక వాతావరణంలో కూర్చొని ఉన్న లుక్ ఆకట్టుకుంటోంది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానున్న ఈ చిత్రానికి సంగీతం: రాకేశ్ వేంకటాపురం; సినిమాటోగ్రఫీ: నాని చమిడిశెట్టి; ఎడిటర్: జునైద్ సిద్ధిఖీ; ప్రొడక్షన్ డిజైన్: రాజీవ్ నాయర్.

